অসత్యంతో సాధించిన విజయం కంటే..
సత్యంతో సాధించిన పరాజయమే మేలు
- మహాత్మా గాంధీ

Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 315 | బుధవారం 03 జూన్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ఐదుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం



సుప్రీంకోర్టుకు కొత్తగా మరో ఐదుగురు న్యాయమూర్తులు వచ్చేశారు. వారి చేత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 37కు చేరుకుంది.

- మిగతా 2లో..



## రాహుల్‌తో డీకే శివకుమార్ కీలక భేటీ

2

## బీజేపీకి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం

కోల్‌కతా - సూర్య వాస్తవం



దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న ఆయా పార్టీలు ఢిల్లీలో సమావేశమవుతాయని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. అయితే ప్రదర్శనల్లో పాల్గొనవద్దని టీఎంసీ కార్యకర్తలను పోలీసులు బెదిరిస్తున్నారని

- మిగతా 2లో..



## బెదిరింపులకు భయపడం

### - తెలంగాణలో పోటీచేస్తాం : పవన్‌కల్యాణ్

హైదరాబాద్ - సూర్య వాస్తవం

తెలంగాణలో జరిగే ఎన్నికల్లో ఇకపై జనసేన పార్టీ పోటీచేస్తుందని ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం అంతర్భాగమేననీ, బెదిరిస్తే భయ పడమని చెప్పారు. మరోవైపు ఆంధ్రలో ముఖ్యమంత్రి అయ్యే దిక్కులేదు.. తెలంగాణలో ముఖ్యమంత్రి అవు తానా? అంటూ వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో

- మిగతా2లో..

# భారత్‌లో ఉద్యోగ సంక్షోభం

### - ఇరాన్‌పై అమెరికా యుద్ధం ఎఫెక్ట్

- గల్ఫ్ నుంచి తిరిగొస్తున్న కార్మికులు
- ఎగుమతుల క్షీణతతో ఉపాధి సంకటం
- ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టని మోదీ సర్కారు
- కేంద్రం తీరుపై సర్వత్రా తీవ్ర విమర్శలు
- ఆర్థిక నిపుణులు, మేధావుల హెచ్చరికలు



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

పశ్చిమాసియాలో ఇరాన్ యుద్ధ ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థలోని రెండు ప్రధాన ఉపాధి మార్గాలను గట్టిగా దెబ్బ తీస్తోంది. ఒకవైపు గల్ఫ్ దేశాల్లో పని చేసే భారతీయులు ఉద్యోగాలు కోల్పోయి స్వదేశానికి తిరిగి వస్తున్నారు. మరోవైపు తోలు, వస్త్రాలు, గాజు ఉత్పత్తుల వంటి కార్మిక ఆధారిత ఎగుమతి రంగాలు భారీ ఒత్తిడిని ఎదుర్కొంటు న్నాయి. భారత్‌లో మోడీ పాలనలో ఇప్పటికే నిరుద్యోగం తీవ్రమైంది. ఉద్యోగాలు లేక, తక్కువ జీతాలతో సమస్యలతో పోరాడుతున్న దేశ యువతకు ప్రస్తుత పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోందని ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

**గల్ఫ్ దేశాల్లో తగ్గిన ఉద్యోగ అవకాశాలు**

గతకొన్ని దశాబ్దాలుగా గల్ఫ్ దేశాలు లక్షలాది మంది భారతీయులకు ఉపాధి కేంద్రాలుగా ఉన్నాయి. ముఖ్యంగా యూపీ, కేరళ, బీహార్ వంటి రాష్ట్రాల నుంచి లక్షల మంది అక్కడ పని చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. కానీ ఇరాన్ యుద్ధం, చమురు రవాణా సంక్షోభం, ఆర్థిక అనిశ్చితి కారణంగా గల్ఫ్ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. సౌదీ అరేబి యాలో జ్యువెలరీ దుకాణంలో నెలకు రూ.30 వేల వరకు సంపాదించిన మహమ్మద్ ఖురేషీ అనే యువకుడు ఇప్పుడు కాన్పూర్‌లో బంధువుల టీ స్టాల్ వద్ద పని చేస్తూ కేవలం మూడో వంతు ఆదాయంతో జీవనం సాగిస్తున్నాడు. "సౌదీలో జీవితం సులభంగా ఉండేది. ఇక్కడ బతుకు చాలా కష్టం. యుద్ధం త్వరగా ముగిసి మళ్లీ గల్ఫ్‌కు వెళ్లాలని కోరుకుంటున్నాను" అని మహ్మద్ ఖురేషీ చెప్పాడు. భారత ఆర్థిక వ్యవస్థ దాదాపు ఏడు శాతం వృద్ధిని నమోదు చేస్తుందని కేంద్ర ప్రభుత్వం

- మిగతా 2లో..



## యువత జీవితాలను డ్రగ్ డీలర్లు నాశనం చేస్తున్నారు !

### - మాదక ద్రవ్యాల కేసులో నిందితునికి బెయిల్ నిరాకరించిన సుప్రీం



## జనసేన సభ నిర్వహణ పిటిషన్ తిరస్కరణ

హైదరాబాద్ - సూర్య వాస్తవం

హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించ తలపెట్టిన జనసేన సాధకుల సమావేశానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలు

- మిగతా3లో..



## అమరావతి రైతులకు అండగా ఉంటాం

### - లీగల్ ప్యానెల్ ఏర్పాటు చేసి న్యాయపోరాటం చేస్తాం
### - అవసరం అయితే భూములు వెనక్కి ఇస్తాం
### - మాజీ సీఎం వైఎస్ జగన్

2

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఆషామాషీగా తీసుకోవద్దు

### - ఎస్ఐఆర్‌పై టిడిపి నేతల వర్క్ షాపులో చంద్రబాబు హెచ్చరిక
### - కూటమి పార్టీలతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి

అమరావతి- సూర్య వాస్తవం



రాష్ట్రంలో చేపట్టనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్ -సర్) కార్యక్రమంను ఆషామాషీగా తీసుకోవద్దని తెలుగుదేశం పార్టీ నేతలను ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఎస్ఐఆర్ పై టిడిపి కేంద్ర కార్యాలయంలో ఎంఎల్ఎలు, ఎంపిలు, ఎంఎల్‌సిలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, పరిశీలకులు, బూత్ స్థాయి ఏజెంట్లకు మంగళవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఎస్ఐఆర్ పట్ల వ్యవహరించాల్సిన తీరుపై దిశానిర్దేశం చేశారు. "సర్"పై అవగాహన పెంచుకోండి, అప్రమత్తంగా ఉండండి.- అని ఆయన అన్నారు. మన ఓట్లు ఉన్నాయో లేదో పక్కాగా చూసుకోవాలని, రాష్ట్రం నుంచి వేరే ప్రాంతాలకు పనుల నిమిత్తం వెళ్ళిన వారి ఓట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 'ఎన్నికల్లో ఓటర్ల జాబితాలను ఆధారం చేసుకుని వ్యూహాలు, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని 'సర్' ప్రక్రియపై రాష్ట్రస్థాయి నేతలు మొదలుకుని. గ్రామస్థాయి వరకు ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలి- అని చెప్పారు. 'వర్చువల్‌గా మహానాడును నిర్వహించుకోవడం సాధ్యమా అనే అనుమానాలను పటాపంచలు

- మిగతా 3లో..



## రాష్ట్రాభివృద్ధే సంకల్పం

- తెలంగాణ రైజింగ్ సారథులు రైతులు, రైతు కూలీలే
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ ఎకానమీనే లక్ష్యం
- గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఫ్యూచర్ సిటీ
- ఆర్థిక శక్తి కేంద్రాలుగా మహిళా సంఘాలు : సీఎం రేవంత్‌రెడ్డి
- ఘనంగా తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకలు
- జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
- 18 మంది పోలీసులకు ప్రతిభా పురస్కారాలు

3

## ఐదుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుతం ఒకే ఒక్క పోస్టు ఖాళీగా ఉంది. సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య పెరగడంతో .. కొత్త న్యాయమూర్తుల నియామకం కోరుతూ మే 16న ఆర్డినెన్స్ జారీ చేశారు. సుప్రీం కోర్టులో సుమారు 93 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో పంజాబ్-హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి షీల్ నాగు, సీనియర్ న్యాయవాది వి. మోహన్ , బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ సచ్‌దేవ్, జమ్మూకశ్మీర్ అండ్ లడాక్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అరుణ్ పల్లి ఉన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ ఏడాది చివరలో నలుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టులో ప్రస్తుతం జస్టిస్ బివి నాగరత్న మాత్రమే మహిళా న్యాయమూర్తిగా ఉన్నారు. ఇప్పుడు జస్టిస్ మోహన బాధ్యతలు చేపట్టడంతో సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తుల సంఖ్య రెండుకు చేరింది. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా ఉంటూ అదే న్యాయస్థానానికి న్యాయమూర్తి అయిన వారి సంఖ్య 12కు చేరింది. అయితే, వయసు రీత్యా కొత్త న్యాయమూర్తుల్లో ఎవరూ సీజేఐగా పదోన్నతి పొందే అవకాశం లేదు.

## రాహుల్‌తో డీకే శివకుమార్ కీలక భేటీ

**హైదరాబాద్ - సూర్య వాస్తవం**

ఇటీవల కర్నాటక సీఎం పదవీకి సిద్దరామయ్య రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో డీకే శివకుమార్ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. రేపు సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.అదే విధంగా డీకే శివకుమార్ నేతృత్వంలో కొత్త మంత్రివర్గం ఏర్పాటు కానుంది. ఆయా నేతలకు మంత్రి పదవులు దక్కనున్నాయి. ఈక్రమంలోనే కాబోయే సీఎం డీకే శివకుమార్ కాంగ్రెస్ అగ్రనేతలతో కీలక భేటీ నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం ఢిల్లీలో పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశం అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముందు మంత్రివర్గ ఏర్పాటు, కీలక సంస్థాగత నియామకాలపై చర్చల కోసం భేటీ జరగనుంది. త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయనున్నారు.

## బీజేపీకి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

మంది పడ్డారు. ఎన్ని బెదిరింపులు వచ్చినా తమ నిరసన మాత్రం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. పునరావాసం చూపకుండా వీధి వ్యాపారాలను తొలగించడం అన్యాయమని అన్నారు. ఈ పద్ధతిని టీఎంసీ ప్రభుత్వం ఎప్పుడూ అవలంబించలేదని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో తాను కార్యకర్తలకు మద్దతుగా వారితో కలిసి పోరాడతానని వెల్లడించారు. తన జీవితంలో ఎవరికైతే తాను అండగా నిలిచానో వారే ఇప్పుడు ఒక ద్రోహితో చేతులు కలపడం విచారంగా ఉందని సీఎం సువేందు అధికారిని ఉద్దేశించి మమత వ్యాఖ్యానించారు.

## ఆషామాషీగా తీసుకోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తూ సక్సెస్ చేసుకోగలిగాం. ఇప్పుడు పార్టీ యంత్రాంగంపై 'సర్' అనే అతి పెద్ద కీలక బాధ్యత ఉంది. - అని అన్నారు. 'అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో ఉండాలి. ఓటు నమోదు చేసుకోవడం పౌరుల బాధ్యత అయితే, అవగాహన కల్పించడం రాజకీయ పార్టీల బాధ్యత. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలి.

ప్రతి ఓటు మ్యాపింగ్ చేయించాలి- అని దిశానిర్దేశం చేశారు. ప్రతి 20-25 ఏళ్లకోసారి 'సర్' జరుగుతుంది. 2002 ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకుని ప్రస్తుతం ప్రక్రియ కొనసాగుతోంది. జులై 14లోపు రెండు విడతల్లో ఓట్ల మ్యాపింగ్ జరగనున్న నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయానికి ఇది తొలి పరీక్ష అవుతుందని చెప్పారు. 'ఎన్నికల సమయంలోనే కాకుండా నిరంతరం కలిసి పని చేయాలి. కూటమి పార్టీలను సమన్వయం చేసుకుంటూ 'సర్'పై యాక్షన్ ప్లాన్ చేయాలి. త్వరలో మూడు పార్టీల కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటవుతుంది.- అని చంద్రబాబు చెప్పారు.'సర్'పై రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు శిక్షణ ఇస్తాం. 2024 ఎన్నికల్లో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లు పెద్ద ఎత్తున వచ్చి ఓటేయడం వల్లే 164 స్థానాల్లో విజయం సాధించగలిగాం. అని అన్నారు.

వైసిపిని పరోక్షంగా ప్రస్తావిస్తూ 'గొడ్డలి పార్టీపై అప్రమత్తంగా ఉండాలి. చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి..ఓటర్ల జాబితాపైనా ఆ పార్టీతో విషయంలో జాగ్రత్త అవసరం.- అని చెప్పారు. 'అభివృద్ధి, సుపరిపాలన ద్వారానే ఓట్లు వస్తాయి. ప్రజాప్రతినిధుల ప్రవర్తన కూడా విజయాపజయాలను ప్రభావితం చేస్తుంది. కొత్త ఎంఎల్‌ఎలు వన్‌టైం ఎంఎల్‌ఎలుగా మిగిలిపోవద్దు. మెగా డిఎస్‌సిపై తప్పుడు ప్రచారాలను గట్టి వాదనలతో తిప్పికొట్టాలి- అని అన్నారు. సైకిళ్లపై ఇంటింటి ప్రచారం జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాలని చంద్రబాబు చెప్పారు... రెండేళ్లల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలి. 45 రోజుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టాలి. ఈ ఇంటింటి ప్రచారంలో నేను కూడా పాల్గొంటాను. సైకిళ్ల మీద వెళ్లి ప్రజలను కలవాలి. వీలుంటే ఇ-సైకిళ్లపై ప్రచారం చేపట్టాలి. ప్రధానిగా మోడీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. నేను నాలుగోసారి సిఎంగా ఉన్నాను. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఈ నెల 21వ తేదీన యోగా డేను అమరావతిలో 25 వేల మందితో నిర్వహిస్తాం. - అని చంద్రబాబు చెప్పారు.

# భారత్‌లో ఉద్యోగ సంక్షోభం

(మొదటిపేజీ తరువాయి)

గొప్పగా చెప్పుకుంటున్నది. కానీ క్షేత్రస్థాయి పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నా యని విశ్లేషకులు వివరిస్తున్నారు. దేశంలో ప్రతి సంవత్సరం ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్న 60 నుంచి 70లక్షల మంది యువతకు సరిపడా ఉపాధి అవకాశాలు లేవని ఆర్థిక నిపుణులు హెచ్చ రిస్తుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది.

**తీవ్ర ఒత్తిడిలో తోలు పరిశ్రమ.. లక్షలాది మందిపై ప్రభావం**

యూపీలోని కాన్పూర్‌లో గల తోలు పరిశ్రమ లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు 500 మందికి పైగా కార్మికులతో నడిచిన కింగ్స్ ఇంటర్నేషనల్ ఫ్యాక్టరీ ఇప్పుడు సగం సామ ర్థ్యంతోనే పనిచేస్తోంది. ఇంధనం, గ్యాస్, రవాణా ఖర్చులు పెరగడం, విదేశీ డిమాండ్ తగ్గడం వల్ల నియామకాలు నిలిచిపోయాయని యజమాని తాజ్ ఆలమ్ తెలిపారు. కాన్పూర్ ఒక్కటే భారత వార్షిక ఆరు బిలియన్ డాలర్ల తోలు ఎగుమతుల్లో దాదాపు నాలుగో వంతు వాటా కలిగి ఉంటుంది. ఈ రంగంపై నేరుగా లేదా పరోక్షంగా ఐదు లక్షల మందికిపైగా ఆధారపడి ఉన్నారని తోలు ఎగుమతి దారుల మండలి ఉపాధ్యక్షుడు ముక్తారుల్ అమీన్ చెప్పారు. గల్ఫ్ ప్రాంతంలో సుమారు 90 లక్షల మంది భారతీయులు పనిచేస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ అంచనాల ప్రకారం 2025లో 4.4 శాతంగా ఉన్న గల్ఫ్ ఆర్థిక వృద్ధి 2026లో 1.3 శాతానికి పడిపోవచ్చు. దీనితో అక్కడ ఉద్యోగ అవకాశాలు మరింత తగ్గే ప్రమాదం ఉంది.

**ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టని కేంద్రం**

గల్ఫ్ దేశాలపై అతిగా ఆధారపడిన వలస ఉపాధికి ప్రత్యామ్నాయాలు సృష్టించలేకపోవడం, దేశీయ పరిశ్రమలకు స్థిరమైన రక్షణ కల్పించకపోవడం, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు సరైన మద్దతు లేకపోవడంతోనే ఇప్పుడు లక్షలాది కుటుంబాలు అస్థిరతను ఎదుర్కొం టున్నాయని వారు అంటున్నారు. అలాగే యువతకు నాణ్యమైన శాశ్వత ఉద్యోగాల బదులు తాత్కాలిక గిగ్ పనులు, కాంట్రాక్ట్ ఉద్యోగాలే పెరుగుతుండగా, ప్రభుత్వం మాత్రం జీడీపీ గణాంకాలపై మాత్రమే దృష్టి పెట్టిందనే విమర్శలూ వినిపిస్తున్నాయి. ఏఐ వల్ల ఉద్యోగాలు తగ్గే ప్రమాదం ముందే కనిపిస్తున్నప్పటికీ, దానికి సరిపోయే విద్యా-ఉపాధి విధానాలు తీసుకురావడంలో కేంద్రం ఆలస్యం చేసిందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

**ఉద్యోగాలపై ఏఐ ఎఫెక్ట్**

ఇక మరోవైపు ఏఐ ప్రభావం కూడా వైట్‌కాలర్ ఉద్యోగాలపై పడుతోంది. తయారీ, ఐటీ, లాజిస్టిక్స్ రంగాల్లో స్థిర ఉద్యోగాల బదులు కాంట్రాక్ట్, గిగ్, అసంఘటిత ఉపాధి పెరుగు తోందని నిపుణులు చెప్తున్నారు. భారత్‌లో నిరుద్యోగ రేటు ఏప్రిల్‌లో 5.2 శాతానికి పెరిగింది. పట్టణ యువతలో నిరుద్యోగం దాదాపు 14 శాతానికి చేరింది. చదువుకున్న యువత తక్కువ జీతాలు, తమ నైపుణ్యాలకు సరిపోని పనుల్లో ఇరుక్కు పోతున్నారని ఆర్థికవేత్తలు అంటున్నారు. మధ్యప్రాచ్యంలో ఇరాన్‌పై అమెరికా యుద్ధం ప్రభావం భారత్‌పై పడుతోంది. గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు కుదేలవ్వడంతో అక్కడి భారతీయులు స్వదేశీ బాట పడుతున్నారు. ఇక భారత్‌లో చమురు రవాణా ఖర్చులు పెరగడం, ఎగుమతుల మందగమనం, కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావం... ఇవన్నీ భారత యువత భవిష్యత్తుపై మబ్బులు కమ్ముతున్నాయి. ఇక భారత్‌ను వేగంగా అభివృద్ధి చెందుతోన్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ప్రచారం చేసుకుంటున్న మోడీ ప్రభుత్వం... రాబోయే పరిస్థితులను అంచనా వేయడంలో విఫలమైంది. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టడంలో ఉదాసీనంగా వ్యవహరించింది. దేశంలో ఉద్యోగాల కొరత, తక్కువ జీతాలు, అస్థిర ఉపాధి పెరుగుదలను అడ్డుకోలేక పోతున్నదని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు.

**మోడీ సర్కారు ఘోర వైఫల్యం**

కేంద్రంలోని మోడీ సర్కారు భారత్ 'ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ' అనే ప్రచారాన్ని బలంగా వినిపిస్తోంది. కానీ దేశంలో ఉద్యోగాల సృష్టిలో మాత్రం ప్రభుత్వ ఘోర వైఫల్యం బయటపడుతోందనే విమర్శలు ఉన్నాయి. మోడీ ప్రభుత్వం 'మేకిన్ ఇండియా', 'స్కిల్ ఇండియా', 'స్టార్టప్ ఇండియా' వంటి భారీ నినాదాలు ఇచ్చినా, దేశంలో కార్మిక ఆధారిత తయారీ రంగాలను బలోపేతం చేయడంలో మాత్రం కేంద్రం దారుణంగా విఫలమైందని ఆర్థిక విశ్లేషకులు, మేధావులు అంటున్నారు. ప్రపంచ సంక్షోభాలకు భారత ఉపాధి వ్యవస్థ ఎంత బలహీనంగా మారిందో ఈ పరిస్థితి చూపిస్తోందని వివరిస్తున్నారు.

# అమరావతి రైతులకు అండగా ఉంటాం

- లీగల్ ప్యానెల్ ఏర్పాటు చేసి న్యాయపోరాటం చేస్తాం
- అవసరం అయితే భూములు వెనక్కి ఇస్తాం
- మాజీ సీఎం వైఎస్ జగన్

**అమరావతి - సూర్య వాస్తవం**

అమరావతి రాజధాని రైతులకు అండగా ఉంటామని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి చెప్పారు. మంగళవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో రాజధాని ప్రాంతానికి చెందిన ఉండవల్లి, పెనుమాక, నిడమర్రు, ఎర్రపాలెం, కుర్రగల్లు గ్రామాలకు చెందిన రైతులు ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతి రైతుల కోసం పార్టీ తరపున లీగల్ ప్యానెల్ ఏర్పాటు చేస్తామని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అక్కడి రైతుల భూములు కాపాడేందుకు న్యాయ పోరాటం చేస్తామని, రైతుల భూములు బలవంతంగా లాక్కోవడం దారుణమని పేర్కొన్నారు. అమరావతి రైతులకు న్యాయం చేస్తామని, ఇప్పుడు దౌర్జన్యం చేస్తున్న వారందరి పని పడతామని అన్నారు. తప్పు చేస్తున్న ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించాల్సిందేనని అన్నారు. రైతులను సంతోష పెట్టే విధంగా ఉండాలన్నదే వైసిపి అభిమతమని చెప్పారు. ఇప్పటికే రాజధాని పేరుతో 50 వేల ఎకరాలు తీసుకున్నారని, ఇంకా 50 వేల ఎకరాలు అవసరం లేదని, అందుకే మావిగన్ ప్రతిపాదించామని పేర్కొన్నారు. ఇప్పటికే గన్నవరంలో విమానాశ్రయం ఉందని, దానికి దగ్గర్లోనే మరో ఎయిర్‌పోర్టుకు అనుమతి ఇవ్వరని చెప్పారు. పనులు ఇదే మాదిరి జరిగితే మరో 30 ఏళ్ల తరువాత కూడా రాజధాని కనిపించదన్నారు. కనీస మౌలిక వసతుల కల్పన కోసం ఎకరానికి రూ.2 కోట్లు కావాలని 12 ఏళ్ల క్రితమే బ్యాంకులకు నివేదిక ఇచ్చారని తెలిపారు. నిజానికి ఇప్పటికి ఆ రేటు పెరిగిందని, ఈ లెక్కన రోడ్లు, డ్రైనేజీ, నీరు, కరెంటు వీటిన్నింటికే ఎన్నేళ్లు ఎన్ని కోట్లు ఖర్చు చేయాలని ప్రశ్నించారు. కొండవీటి వాగుపై ఎత్తిపోతల పథకం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. వైసిపిది రైతు పక్షపాత ప్రభుత్వమని, ఇక్కడ రైతులకు నష్టం కలగ కూడదనే మావిగన్‌ను ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.

**అవకాశం ఉంటే భూములు వెనక్కు**

అమరావతి రైతులు ఏం కావాలంటే అది చేస్తామని, బలవంతపు భూ సేకరణ ఉండదని, అవసరం అయితే, భూములు వెనక్కి ఇస్తామని జగన్ తెలిపారు. రైతుల పోరాటంలో వైసిపి న్యాయ విభాగం కూడా పాలు పంచుకుంటుందన్నారు. ఇప్పుడు చేయగలిగింది న్యాయ పోరాటం మాత్రమేనని అన్నారు. మూడేళ్ల తర్వాత వైసిపి ప్రభుత్వం ఏర్పడితే, రైతులకు పూర్తి న్యాయం చేస్తామని చెప్పారు. రైతులు భూమి ఇవ్వకపోతే, ప్లాట్లు కేటాయించి రిజిస్ట్రేషన్ చేయడం, కాలువ తవ్వడం, రోడ్లు వేయడం, తోడిన నీరు పంపింగ్ చేయడం, దగ్గర్లో రిజర్వాయర్లు ఉంటే, గండి కొట్టి, నీరు పారేలా చేయడం దారుణమని తెలిపారు. అలా దౌర్జన్యం చేసే వారికి శిక్ష పడేలా చేస్తామని వివరించారు. ఇప్పుడు తప్పు చేస్తున్న ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించేలా చేస్తామని జగన్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు డాక్టర్ గాదె గంగాధరనాయుడు (కన్నారావునాయుడు) మాట్లాడుతూ ఉండవల్లిలో భూసమీకరణలో 1100 ఎకరాలు కావాలనుకుంటే ఇచ్చింది 250 ఎకరాలు మాత్రమే. అందులో రైతులు ఇచ్చింది 70 నుంచి 80 ఎకరాలు మాత్రమే. అక్కడ పారిశ్రామికవేత్తలు ఇచ్చిందే ఎక్కువని తెలిపారు.కరకట్టను విస్తరించుకోవచ్చని తెలిపారు. మున్నంగి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఉండవల్లి గ్రామాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కొండవీటి వాగుకు ఎత్తిపోతల పథకాలు పెట్టారు. వరద వచ్చినప్పుడు ఇటు కొండవీటి వాగులోనూ, అటు కృష్ణానదిలోనూ వరద దాదాపుగా ఉంటుంది. అలాంటప్పుడు నీటిని ఎలా తొలగించగలరో అర్థం కావడం లేదని తెలిపారు. వైసిపి మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ తాడేపల్లి హైవేకు కూడా చాలా దగ్గరగా ఉంటుంది. ఎలాగైనా ఇక్కడ భూములు తీసుకుని, తనకు సంబంధించిన వారికి ఈ విలువైన భూముల్లో ప్లాట్లు ఇవ్వాలన్నది ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పెనుమాకకు చెందిన కళ్లం శ్రీకాంత్‌రెడ్డి, మేకా శివారెడ్డి, కొర్రప్రోలు జగదీశ్వర్‌రెడ్డి, గుంటక నరేష్‌రెడ్డి, మేకా వెంకటరెడ్డి, ఎర్రబాలెం గ్రామరైతు శంకర్రావు, సందీప్, నేలపాడుకు చెందిన అశోక్, నిడమర్రు రైతు జంగా నాగిరెడ్డి తదితరులు మాట్లాడారు.

## యువత జీవితాలను డ్రగ్ డీలర్లు నాశనం చేస్తున్నారు !

**- మాదక ద్రవ్యాల కేసులో నిందితునికి బెయిల్ నిరాకరించిన సుప్రీం**

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

మాదకద్రవ్యాల రవాణా, సరఫరాకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు మంగళవారం వ్యాఖ్యానించింది. ఒక తరం తర్వాత మరొక తరం యువత జీవితాలను డ్రగ్ డీలర్లు నాశనం చేస్తూ వస్తున్నారని విమర్శించింది. మాదకద్రవ్యాల నిరోధక చట్టం, 1985 నిబంధనల కింద 2022 జూన్‌లో అరెస్టయిన నిందితుడి బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ షీల్ నాగు, జస్టిస్ వి.మోహనలతో కూడిన బెంచ్ తోసిపుచ్చింది. మద్రాసు హైకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ నిందితుడు సుప్రీంను ఆశ్రయించాడు. ఈ కేసులో నిందితుడు పెట్టుకున్న ఆరవ బెయిల్ పిటిషన్ ఇదని పేర్కొంటూ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడానికి తిరస్కరించింది.

2022 జూన్ 11న పిటిషనర్ మరో ఇద్దరు వ్యక్తులతో ఒక సంచీ పట్టుకుని రోడ్డుపై నిలుచుని వుండగా పోలీసులను చూసి వారు పారిపోవడానికి యత్నించారని, దాంతో వారిని పట్టుకోగా పిటిషనర్ వద్ద దాదాపు 10.15 గ్రాముల బరువున్న ఎండిఎంఎ ఎక్టసీ టాబ్లెట్‌లు దొరికాయని ప్రాసిక్యూషన్ పేర్కొంది. ఆ మాదకద్రవ్యాలను జులై 5న చెన్నైలోని ప్రత్యేక కోర్టు ముందు పెట్టగా, సంబంధిత విచారణా కోర్టు ఆమోదం లేకుండానే పోలీసులు దాన్ని తమ వద్ద అట్టిపెట్టుకున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది మద్రాసు హైకోర్టులోవాదించారు. ఆరు మాసాల్లోగా విచారణ పూర్తి చేయాలని 2024 నవంబరులో హైకోర్టు ఆదేశించినా ఇంతవరకు విచారణ పూర్తి కాలేదని సహ నిందితుడికి బెయిల్ మంజూరు చేశారని తెలిపారు. వాణిజ్యపరంగా విక్రయించడానికి వీలైనటువంటి మొత్తంలో, రూపంలో ఆ మాదకద్రవ్యాలు వున్నాయని ప్రాసిక్యూషన్ పేర్కొంది.

## బెదిరింపులకు భయపడం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావ్? ఇక్కడ నీకేం పని అని అంటున్న వారిపై ధ్వజమెత్తారు ' అసలు మీరెవరయ్యా నన్ను బెదిరించడానికి..? నాపై దాడులు చేస్తామంటున్నారు కదా. అందుకే నా అడ్రస్ తెలియాలనే ఇంటి వద్ద ప్రెస్‌మీట్ పెట్టాను. నాకు తెలంగాణలో బెదిరింపుల కన్నా ఆంధ్రాలోనే ఎక్కువ. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశాం. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఒక్క ఆంధ్రప్రదేశ్ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదు. నన్ను విమర్శించేవాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో తిరగలేదు. నేను తిరిగాను' అని పవన్ బదులిచ్చారు. తెలంగాణకు వ్యతిరేకినని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, రాష్ట్రాలను విభజించిన తీరును మాత్రమే తాను వ్యతిరేకించానని అన్నారు. తెలంగాణ విభజనకు వ్యతిరేకం అని వైఎస్ చెప్పినా, ఆయనకు ఊడిగం చేసిన వారు ఇప్పుడు తనను బెదిరిస్తున్నారనీ, వాటికి లొంగిపోయేవాడిని కాదని చెప్పారు. గద్దర్ బతికున్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారు? గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే రెండు రోజుల్లో కొనిచ్చానని తెలిపారు. తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రావారే కారణమా? అని ప్రశ్నించారు. తాను చెరువును ఆక్రమించుకున్నట్లు నిరూపణ అయితే, ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కేవలం రెండువేల మందితో హైదరాబాద్ లో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇవ్వరా? అంటూ ప్రశ్నించారు. ఎపిలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేస్తారా? అని విలేకరులు ప్రశ్నించగా.. గద్దరన్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకున్న వాడిని..తప్పకుండా గద్దర్ విగ్రహాన్ని నెలకొల్పుతానని సమాధానమిచ్చారు.

# సంపాదకీయం

## పొగాకు ముప్పుపై పోరాటం

### - వ్యసనం వెనుక విషచక్రం
### - యువత భవిష్యత్తుకు ప్రమాదం
### - సమష్టి కృషితోనే పరిష్కారం



ఆధునిక ప్రపంచం ఎన్నో రంగాల్లో అద్భుతమైన పురోగతి సాధిస్తున్నప్పటికీ, మానవ ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా కబళిస్తున్న కొన్ని సమస్యలు మాత్రం ఇప్పటికీ సమాజాన్ని వెంటాడుతూనే ఉన్నాయి. వాటిలో పొగాకు వినియోగం అత్యంత ప్రమాదకరమైనది. ప్రతి సంవత్సరం ప్రపంచ యాంటీ టొబాకో డే సందర్భంగా ప్రభుత్వాలు, వైద్య సంస్థలు, స్వచ్ఛంద సంఘాలు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. అయినప్పటికీ పొగాకు వినియోగం పూర్తిగా తగ్గకపోవడం ఆందోళన కలిగించే అంశం. ఒకవైపు పొగాకు వల్ల కలిగే ప్రమాదాల గురించి అందరికీ తెలిసినా, మరోవైపు ఆ అలవాటు నుంచి బయటపడలేకపోతున్న వారి సంఖ్య గణనీయంగానే ఉంది. ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదు, సామాజిక, ఆర్థిక, ఆరోగ్య రంగాలను ప్రభావితం చేస్తున్న జాతీయ సవాలుగా మారింది. పొగాకు ఉత్పత్తులు మనిషి శరీరాన్ని నెమ్మదిగా నాశనం చేసే విషపదార్థాలుగా వైద్య శాస్త్రం చాలా కాలం క్రితమే నిర్ధారించింది. ధూమపానం చేసే వ్యక్తుల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. గుట్కా, జర్దా వంటి నమిలే పొగాకు ఉత్పత్తులు నోటి క్యాన్సర్‌కు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. విచారకరమైన విషయం ఏమిటంటే, పొగాకు వినియోగం వల్ల కలిగే నష్టం వెంటనే కనిపించదు. అందుకే చాలా మంది దానిని పెద్ద ప్రమాదంగా పరిగణించరు. కానీ సంవత్సరాల తరబడి కొనసాగిన ఈ అలవాటు చివరికి ప్రాణాలనే బలితీసుకునే స్థాయికి చేరుకుంటుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పొగాకుకు పూర్తిగా దూరంగా ఉండటమే ఏకైక మార్గమని నిపుణులు పదేపదే చెబుతున్నా, ఆ సందేశం అందరికీ చేరడం లేదు.

ఇటీవలి కాలంలో యువతలో పొగాకు వినియోగం పెరుగుతుండటం మరింత ఆందోళనకర అంశం. ఒకప్పుడు పెద్దవారికే పరిమితమైన ఈ అలవాటు ఇప్పుడు విద్యార్థుల వరకు విస్తరిస్తోంది. స్నేహితుల ప్రభావం, సామాజిక ఒత్తిడి, ఆధునికత పేరుతో కొందరు యువకులు ధూమపానాన్ని ఒక ఆకర్షణీయమైన అలవాటుగా భావిస్తున్నారు. సినిమాలు, సామాజిక మాధ్యమాలు, కొన్ని వాణిజ్య ప్రకటనలు కూడా పరోక్షంగా ఈ ధోరణికి బలం చేకూరుస్తున్నాయని విమర్శలు ఉన్నాయి. యుక్తవయస్సులో ప్రారంభమైన వ్యసనం జీవితాంతం వెంటాడే ప్రమాదం ఉంటుంది. అందుకే పాఠశాల స్థాయి నుంచే ఆరోగ్య విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం, పొగాకు దుష్ప్రభావాలపై అవగాహన పెంచడం అత్యవసరం. పొగాకు వల్ల కలిగే నష్టం కేవలం వినియోగదారుడికే పరిమితం కాదు. ధూమపానం చేసే వ్యక్తి చుట్టూ ఉన్నవారు కూడా దాని ప్రభావానికి గురవుతారు. కుటుంబ సభ్యులు, చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు పరోక్ష ధూమపానం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అంటే ఒక వ్యక్తి తీసుకునే చెడు నిర్ణయం మొత్తం కుటుంబం ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఇది వ్యక్తిగత స్వేచ్ఛ పరిధిని దాటి ప్రజారోగ్య సమస్యగా మారుతోంది. అందుకే ప్రపంచంలోని అనేక దేశాలు బహిరంగ ప్రదేశాల్లో ధూమపానంపై కఠిన నిబంధనలు అమలు చేస్తున్నాయి. ప్రజారోగ్య పరిరక్షణలో ఇటువంటి చర్యలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది.

ఆరోగ్య సమస్యలతో పాటు పొగాకు ఆర్థికంగా కూడా భారంగా మారుతోంది. రోజూ సిగరెట్లు, గుట్కా వంటి ఉత్పత్తుల కోసం ఖర్చు చేసే చిన్న మొత్తాలు కాలక్రమంలో భారీ వ్యయంగా మారతాయి. వ్యసనం కారణంగా ఉత్పాదకత తగ్గిపోవడం, అనారోగ్యంతో ఉద్యోగాలకు దూరమవడం, వైద్య చికిత్సల కోసం అధికంగా ఖర్చు చేయాల్సి రావడం వంటి సమస్యలు కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తాయి. ఒక వ్యక్తి పొగాకు మానేయడం ద్వారా కేవలం తన ఆరోగ్యాన్నే కాదు, తన కుటుంబ ఆర్థిక భవిష్యత్తును కూడా కాపాడగలడు. ఈ విషయాన్ని సమాజం మరింత లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. పొగాకు నియంత్రణలో ప్రభుత్వాల పాత్ర కూడా అత్యంత కీలకం. హెచ్చరిక చిత్రాలు, అధిక పన్నులు, అమ్మకాలపై పరిమితులు, విద్యాసంస్థల సమీపంలో విక్రయాల నిషేధం వంటి చర్యలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. అయితే చట్టాలు మాత్రమే సరిపోవు. వాటి అమలు కూడా సమర్థంగా ఉండాలి. ముఖ్యంగా చిన్నారులకు, యువతకు పొగాకు ఉత్పత్తులు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. అక్రమ విక్రయాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. ప్రజల్లో అవగాహన పెరగడం, చట్టాలు కఠినంగా అమలవడం రెండూ సమాంతరంగా సాగినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి.

పొగాకు వ్యసనం నుంచి బయటపడాలనుకునే వారికి సమాజం కూడా అండగా నిలవాలి. చాలామంది మానేయాలని కోరుకున్నా, శారీరకంగా, మానసికంగా ఎదురయ్యే ఇబ్బందుల కారణంగా మళ్లీ అదే అలవాటుకు లోనవుతుంటారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, వైద్యుల సలహాలు, స్నేహితుల సహకారం ఇలాంటి సందర్భాల్లో ఎంతో ఉపయోగపడతాయి. వ్యసనాన్ని ఒక నేరంగా కాకుండా ఆరోగ్య సమస్యగా చూడడం ద్వారా మరింత మందికి సహాయం చేయగలుగుతాం. ఈ దృక్పథం సమాజంలో పెరగాల్సిన అవసరం ఉంది. ప్రపంచ యాంటీ టొబాకో డే ఒక రోజుకు మాత్రమే పరిమితమయ్యే కార్యక్రమం కాదు. ఇది ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సంబంధించిన నిరంతర ఉద్యమం. పొగాకు వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను గుర్తించడం మాత్రమే కాకుండా, వాటిని నివారించే చర్యలు తీసుకోవడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత. వ్యక్తి, కుటుంబం, సమాజం, ప్రభుత్వం కలిసి పనిచేసినప్పుడే పొగాకు ముప్పును సమర్థంగా ఎదుర్కోగలం. ఆరోగ్యమే నిజమైన సంపద అనే విషయాన్ని గుర్తుంచుకుని, పొగాకుకు దూరంగా ఉండే జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు మరింత ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించగలుగుతాం.

# రాష్ట్రాభివృద్ధే సంకల్పం

(మొదటిపేజీ తరువాయి)

**హైదరాబాద్ - సూర్య వాస్తవం**

తెలంగాణ రైజింగ్-2047కు సారథులు రైతులు, రైతు కూలీలేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2047నాటికి మూడు ట్రిలియన్ డాలర్ ఎకానమీ సంకల్పం, తెలంగాణను ప్రపంచానికే గేట్‌వేగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కళాకారుల ప్రదర్శనలను తిలకించారు. 18 మంది పోలీసులకు, వారి కుటుంబాలకు అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ అమరులను స్మరించుకు న్నారు. రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్ష?లు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలిపారు.
నిర్మూలనే ప్రాధాన్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా తెలంగాణ గడ్డపై పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు.

### సాగునీటి రంగానికి ప్రాధాన్యత

ప్రాణహిత -- చేవేళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోసే ప్రయత్నం చేస్తున్నామనీ, తుమ్మిడిహట్టి బ్యారేజీ కోసం మహారాష్ట్ర సీఎంకు పలు లేఖలు రాశామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల పునరుద్ధరణ పనులు మొదలుపెట్టామని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాల వాటా కోసం లౌక్యంతో కొట్లాడతామన్నారు.

### ఆర్థిక శక్తి కేంద్రాలుగా మహిళా సంఘాలు

రాష్ట్రంలో మహిళా సంఘాలు ఆర్థిక శక్తి కేంద్రాలుగా, ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే క్షేత్రాలుగా మారాయని సీఎం అన్నారు. ఇందిరా మహిళా శక్తి సూపర్ బజార్లు, లాజిస్టిక్ హబ్‌లు, గోదాములు, రైస్ మిల్లులు ఏర్పాటుకు వాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆడబిడ్డలు దాదాపు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకోగలిగారనీ, ఆ డబ్బులు ఆ కుటుంబాల ఆర్థిక బలోపేతం కోసం దోహదపడ్డాయని తెలిపారు. 42.90 లక్షల కుటుంబాలకు రూ.500 రూపాయలకే సిలిండర్లు, 53.09 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందుస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో 3కోట్ల 38 వేల మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు.

### టార్గెట్ 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు

రూ.22, 500 కోట్లు కేటాయించి 4.50 లక్షల ఇంది రమ్మ ఇళ్లను మంజూరు చేశామనీ, కేవలం 13 నెలల కాలంలోనే లక్ష ఇండ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. సెప్టెంబర్ 17 నాటికి రెండు లక్షల ఇండ్లు పూర్తిచేస్తామని హామీనిచ్చారు.

### గిగ్ వర్కర్లకు చట్టబద్ధ గుర్తింపు

రాష్ట్రంలోని నాలుగు లక్షల మంది గిగ్ వర్కర్లకు చట్టబద్ధ గుర్తింపు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ చట్టం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. 73 రంగాలకు చెందిన కార్మికులకు కనీస వేతనాలను నోటిఫై చేశామని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన యోధులను గుర్తించి, వారికి, వారి కుటుంబాలకు తగిన న్యాయం చేయాలన్న లక్ష్యంతో కె.కేశవరావు, కోదండరాం నాయకత్వంలో అధికారికంగా ఒక కమిటీ వేశామనీ, నివేదిక రాగానే వారందరినీ సముచిత రీతిలో సత్కరించి వారికి న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వే కేంద్ర చేపడుతున్న జన గణనకు రోల్‌మోడల్‌గా నిలిచిందని తెలిపారు.

### ఉద్యోగులకు రూ. కోటి బీమా పథకం

తమ ప్రభుత్వం ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు వేస్తున్నదని సీఎం గర్వంగా చెప్పారు. ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిల కోసం ప్రతినెలా వెయ్యి కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామన్నారు. ఉద్యోగులకు కోటి రూపాయలతో ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశపెట్టామ న్నారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య పథకం అమలు చేయబోతున్నా మని తెలిపారు. రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి దాదాపు రూ.11 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. కన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యతలు స్వీకరించకుండా వృద్ధాశ్రమాలలో చేర్పించి చేతులు దులుపుకుంటున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల పోషణ జవాబుదారీతనం, పర్యవేక్షణకు చట్టం తెచ్చి ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజా ప్రతినిధులను అందులో చేర్చామని తెలిపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణం విషయంలో పట్టుదలగా ఉన్నామన్నారు. గద్దరన్న పేరుతో సినీ అవార్డులు ఇస్తున్నామని సీఎం చెప్పారు. తెలంగాణ మత సామరస్యానికి ప్రతీకఅనీ, అన్నీ మతాలు, కులాలు తెలంగాణ తల్లి ఒడిలో బిడ్డలేనని స్పష్టం చేశారు.

### క్యూర్-ప్యూర్-రేర్ మోడల్

“తెలంగాణ రైజింగ్ -- 2047” విజన్ డాక్యుమెంట్లో క్యూర్-ప్యూర్-రేర్ గా రాష్ట్రాన్ని వర్గీకరించి అభివృద్ధిలో మూడంచెల వ్యూహాన్ని అనుసరిస్తున్నామని సీఎం తెలిపారు. హైదరాబాద్‌లో కబ్జాకు గురైన చెరువులు, కుంటలను కాపాడి వాటిని పునరుద్ధరించే బాధ్యతను హైడ్రాకు అప్పగించామని తెలిపారు. ఎల్ అండ్ టీ నుంచి మెట్రో రైల్‌ను కొనుగోలు చేసి ప్రజల ఆస్తిగా మార్చామని తెలిపారు. మెట్రో ఫేజ్2లో 122.9 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించే ప్రతిపాదనలతో తయారు చేసిన డీపీఆర్ ను కేంద్రానికి సమర్పించామని చెప్పారు.

### మూసీ పునరుజ్జీవనం

ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాల నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం ఫేజ్-1 ప్రాజెక్టు కింద పనులు చేస్తామని తెలిపారు. మూసీ ప్రాజెక్టులో భాగంగానే గోదావరి ఫేజ్ -2, ఫేజ్-3 పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. 2.5 టీఎంసీల గోదావరి జలాలను మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు తరలిస్తామని తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా మూసీ పరివాహకాన్ని తీర్చిదిద్దుతామన్నారు.

### 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేస్తున్నామనీ, శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా అభివృద్ధి చేయటం ద్వారా రీజనల్ కనెక్టివిటీ బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. నాస్కామ్ జీసీసీ ల్యాండ్ స్కేప్ రిపోర్ట్ 2026 ప్రకారం దేశంలో కొత్తగా ఏర్పాటైన బీఎఫ్ఎస్ఐ జీసీసీల్లో 50 శాతం హైదరాబాద్‌ను ఎంచుకోవడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ టూరిజం పాలసీ ద్వారా మూడు లక్ష?ల ఉద్యోగాలు దక్కబోతున్నాయన్నారు. 2030 నాటికి తెలంగాణ టాప్ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలబెట్టాలనేది లక్ష్యమని తెలిపారు. దీంతో ఐదు లక్షల ఉద్యోగాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

### సకల పంటల క్షేత్రంగా తీర్చిదిద్దండి

తెలంగాణలో ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో 236.87 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదైందని సీఎం చెప్పారు. పంటల మార్పిడి ద్వారా తెలంగాణను సకల పంటల క్షేత్రంగా తీర్చిదిద్దాలని రైతులకు పిలుపునిచ్చారు. రూ.20,616 కోట్లను రైతుల ఖాతాల్లో వేసి 25 లక్ష?ల మంది రైతులను రుణ విముక్తులను చేశామనీ, ఉచిత విద్యుత్‌ను కొనసాగిస్తూనే సౌరశక్తితో నడిచే పంప్ సెట్లను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. రైతు సంక్షేమానికి రూ. 1,56,496 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇప్పటివరకు 63.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి సుమారు రూ.11 వేల 903 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. అన్నదాతకు నష్టం రావద్దని దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. యాసంగి సీజన్‌లో దేశంలో సేకరించిన మొత్తం ధాన్యంలో తెలంగాణ వాటా 60 శాతం చెప్పారు. మొక్కజొన్నల కొనుగోళ్లకు సుమారు రూ. 4, 275 కోట్లు, జొన్న కొనుగోళ్లకు రూ.1,154 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించిందని తెలిపారు.

### విద్యపై ఫోకస్

రెండున్నరేండ్లలో 67,763 పోస్టులను భర్తీ చేశామని సీఎం చెప్పారు. ఈ నెలలో టీజీపీఎస్‌సీ ద్వారా ఇంజినీరింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అటవీశాఖ, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, విద్యాశాఖల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించారు. పేదరికం పోవాలన్నా, కుల, మత అంతరాలు తగ్గాలన్నా విద్యయే కీలకమని నొక్కి చెప్పారు. ఫెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ మంచి స్థానాన్ని పొందిందని గుర్తుచేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో విద్యా వ్యవస్థ బలోపేతం చేస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా 1,190 మంది విద్యార్థులు కోర్సులు పూర్తి చేయగా 838 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించటం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 2769 స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ పథకాన్ని అమలు చేస్తామనీ. మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కాలేజీలకు విస్తరించబోతున్నామన్నారు.

## జనసేన సభ నిర్వహణ పిటిషన్ తిరస్కరణ

(మొదటిపేజీ తరువాయి)

చేసిన హౌస్‌మోషన్ పిటిషన్‌ను హైకోర్టు రిజిస్ట్రీ తిరస్కరించింది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సమావేశం నిర్వహించేందుకు జనసేన పార్టీ అనుమతి కోరగా సైబరాబాద్ పోలీసులు శాంతిభద్రతల కారణాలను చూపుతూ అనుమతి నిరాకరించారు. దీంతో పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రాంప్రసాద్ హైకోర్టును ఆశ్రయించారు. సుమారు రెండు వేల మంది కార్యకర్తలు హాజరయ్యే ఈ సమావేశానికి పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా హాజరుకానున్నట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు హైకోర్టు రిజిస్ట్రీ నిరాకరించింది.

### పంచాయతీ భవనానికి ‘రాజిరెడ్డి భవన్’ పేరు పెట్టండి

రాష్ట్ర సర్కార్‌ను ఆదేశించిన హైకోర్టు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ భవనానికి ‘రాజిరెడ్డి భవన్’గా నామకరణం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గ్రామ పంచాయతీ కార్యాలయంపై ‘రాజిరెడ్డి భవన్’ అని స్పష్టంగా కనిపించేలా బోర్డు ఏర్పాటు చేసి నాలుగు వారాల్లో ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, గ్రామ పంచాయతీ అధికారులకు జస్టిస్ నగేశ్ భీమపాక ఉత్తర్వులు జారీ చేశారు. తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి గ్రామాభి వృద్ధికి విశేష సేవలు అందించారనీ, ఆయన పేరును గ్రామ పంచాయతీ భవనానికి పెట్టాలని గ్రామ పంచాయతీ 2017లో ఏకగ్రీవంగా తీర్మానించింది. అనంతరం ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 24న జీవో నెం.96 జారీ చేసినప్పటికీ అధికారులు అమలు చేయలేదని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు రామవరం మాధవిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు పరిశీలించిన న్యాయస్థానం, జీవో 96 ఇప్పటికీ అమల్లోనే ఉందనీ, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయడం అధికారుల బాధ్యతేనని స్పష్టం చేసింది.

### హైకోర్టులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం హైకోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. పోలీసు వందనాన్ని స్వీకరించిన అనంతరం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి. శ్యాం కోషి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, న్యాయవాదులు, కోర్టు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక, చారిత్రక వైభవం ఉట్టిపడాలి


### - గోదావరి పుష్కరాల పై చంద్రబాబు ఆదేశం

**అమరావతి - సూర్య వాస్తవం**

రాష్ట్ర సాంస్కృతిక, చారిత్రక వైభవం ఉట్టిపడేలాగోదావరి పుష్కరాలను ఆకర్షణీయంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాల నిర్వహణపై మంత్రుల కమిటీ, వివిధ శాఖల అధికారులతో సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి అభివృద్ధి ప్రాజెక్టుపై ఆయన సమగ్రంగా చర్చించారు. గోదావరి సమీప ప్రాంతాల్లో ఎన్నో పుణ్యక్షేత్రాలు కొలువై ఉన్నందున పుష్కరాల సమయంలో ఆధ్యాత్మిక పర్యాటకానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులతో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలను నిర్వహించేందుకు అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలన్నారు. గోదావరి పుష్కరాల కన్నా ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. దీంతో పోలవరం ప్రాజెక్టుకు కూడా సందర్శకులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు రహదారిని అఖండ గోదావరిగా అభివృద్ధి చేయాలన్నారు. కేవలం పుష్కరాలను మాత్రమే దృష్టిలో పెట్టుకుని పనులు పరిమితం చేయకుండా, ఇప్పుడు చేసే అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన గోదావరి పరివాహక ప్రాంతానికి ఆస్తిగా మారాలన్నారు. ప్రత్యేక రైళ్ల గురించి లేఖ రాయడంతో పాటు, గోదావరి పుష్కరాలకు కేంద్ర సాయాన్ని కోరాలన్నారు. పర్యాటకుల సౌకర్యం కోసం కుంభమేళా తరహాలో టెంట్ సిటీలను, హోం స్టేలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇరువైపులా రహదారులు నిర్మించడంతో పాటు, గోదావరి గట్టు సుందరీకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. జూన్ 24న యాక్షన్ ప్లాన్‌తో రావాలని, అప్పటి నుంచి పుష్కరాలకు కౌంట్ డౌన్ మొదలవుతుందని చెప్పారు. ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్, ఆర్ టిజి, టిటిడి సంయుక్తంగా రద్దీ నిర్వహణ ప్రక్రియను చేపట్టాలన్నారు. పోలవరం, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ మొత్తం 6 జిల్లాల్లో 525 ఘాట్లను పుష్కరాల కోసం సిద్ధం చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న 288 ఘాట్లతో సహా కొత్తగా 237 ఘాట్లను నిర్మించాలని ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేశారు. ప్రస్తుతం 4.5 కిలోమీటర్ల మేర పొడవైన పుష్కర ఘాట్లను 9.9 కిలోమీటర్ల మేర పెంచాలన్నారు.

# షర్మిల నాయకత్వంలో పనిచేయడం గర్వకరణం

## - దాదా గాంధీని కలిసిన ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం :** దాదా గాంధీని అనంతపురం లో కలిసిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి , వల్లి .గాంధీ ధ్రువ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయంలో ముస్లిం, క్రిస్టియన్ ప్రాధాన్యత ఉంది. ముందు వీళ్లందరు కాంగ్రెస్ వైపు ఉన్నారు. కాని రాజశేఖర్ రెడ్డి మరణం తరువాత జగన్ రెడ్డి వైపు వెల్లారు. మల్లి రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిల రెడ్డి ఏపీసీసీ అద్యక్షులుగా నియమితులు కావడంతో మల్లి రాజశేఖర్ రెడ్డి అభిమానులు, ముస్లిం, క్రిస్టియన్ ఓట్లు మల్లి కాంగ్రెస్ వైపు తిరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయ్. కావున పులివెందుల నియోజకవర్గం లో ముస్లిం, క్రైస్తవ నాయకులను గుర్తుంచి కాంగ్రెస్ పార్టీ చెసిన అబివృద్ధి గుర్చి వివరించి,వారిని పార్టిలోకి చెర్పించాలని, షర్మిలమ్మ నాయకత్వంలో మనం పనిచేయడం చాలా గర్వకరణం, షర్మిలమ్మ నాయకత్వంలో మనమంధరం గోప్ప నాయకులుగా తయారు అవతామణి అన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వార్డుల్లో పర్యటన

## - వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల- సూర్య వాస్తవం :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలపై మాజీ మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి మరియు వైసిపి నాయకులుపర్యటించారు. మంగళవారం జయమ్మ కాలనీ, అహోబిలాపురం లో డ్రైనేజీ మంచి నీటి సమస్యలపై ప్రజల నుండి పలు వినతి మేరకు స్వయంగా వార్డులోకి వెళ్లి పరిశీలించి మున్సిపల్ అధికారులకు తెలిపి వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వై ఎస్ మనోహరరెడ్డి మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామని,అధికారులతో చర్చించి, సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని, వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోడి రమణ, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ వైసిపి నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమర యోధుడు ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య 137వ జయంతి




**గుత్తి -సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలో ని ఫుట్బాల్ మైదానంలో ప్రెసిడెంట్ అబూ బాకర్,కోశాధికారి జెన్నే కుల్లా యిబాబు ఆధ్వర్యంలో దుగ్గిరాల గోపాలకృష్ణ య్య 137వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముం దుగా గోపాలకృష్ణయ్య చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కు ల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు.వక్తలు మాట్లాడుతూ వీరు కృష్ణా జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు.ప్రముఖ కవి,గాయకుడు.జాతీయ నాట్య మండలి స్థాపించి సంగీతం నాటక కార్యక్రమాలుని ర్వహించేవారు.వీరు 1920లో స్వాతంత్ర్య ఉద్య మం లోచేరాడు. చీరాలను అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం మున్సిపాలిటీగా ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ అంతా తిరిగి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రచారం చేసి నందుకు వీరు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించా డు అని కోశాధికారి జెన్నేకు ల్లాయిబాబు తెలిపారు.ఈ కా ర్యక్రమంలో ప్రెసిడెంట్ అబూ బాకర్,కోశాది కారి జెన్నే కుల్లా యిబాబు,షైక్షా వళి,నారాయ ణ రెడ్డి,చెన్నారెడ్డి, నారాయణ శెట్టి,హస్సన్ అహమ్మద్,భీమ లింగ,సుబుర్,రామ చంద్ర త దితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులను మైమరిచేలా ఆలూరు కోన ప్రకృతి అందాలు

**- పరవళ్లు తొక్కుతున్న ఆలూరు కోనను వీక్షించేందుకు వస్తున్న జనవాహిని**



**తాడిపత్రి- సూర్య వాస్తవం :** తాడిపత్రి నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రం, ఒకటైనటువంటి పర్యాటక ప్రాంతమైన ఆలూరుకోన జలపాతం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. మండలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కొండ కోనల నుంచి వస్తున్న నీటితో జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది.వేసవి సెలవులు ముగియడానికి ఇంకా 10 రోజుల సమయం మాత్రమే ఉండటంతో, ఈ ప్రకృతి అందాలను వీక్షించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉంది.

**ఆహ్లాదకరమైన ఆలూరు కోన చారిత్రక నేపథ్యం**

ఆలూరు కోనలోని శ్రీరంగనాథస్వామి ఆలయం విజయనగర సామ్రాజ్య కాలానికి చెందినది. ఈ ఆలయాన్ని క్రీ.శ.1334లో విజయనగర రాజు బుక్కరాయల ఆస్థానంలోని సేనాధిపతి యెర్రమరాజు నిర్మించాడని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. ఆలయ నిర్వహణ కోసం భూములను కూడా దానం చేశాడని పేర్కొనబడింది. ప్రకృతి మధ్యలో పవిత్ర క్షేత్రంకొండల మధ్యలో ఉన్న ఈ ఆలయం పక్కనే ఏడాది పొడవునా ప్రవహించే సహజ జలధార (నేచరల్ స్ప్రింగ్) ఉంది. ఈ నీరు రాళ్ల మధ్య నుంచి నిరంతరం ప్రవహించడం ఈ ప్రాంత ప్రత్యేకతగా భావిం చబ డుతుంది. స్థల పురాణం స్థానిక కథనాల ప్రకారం, మహర్షి విశ్వామిత్రుడు యజ్ఞం నిర్వహిస్తున్న సమయంలో తాటక, మారీచ అనే రాక్షసులు ఆటంకం కలిగించారని చెబుతారు. తరువాత శ్రీరాముడు, లక్ష్మణుడు వారిని సంహరించి ఋషుల యజ్ఞాన్ని రక్షించారని పురాణగాథ ఉంది. ఆ ప్రాంత పవిత్రతకు గుర్తుగా తరువాత ఈ దేవాలయం నిర్మించబడినట్లు స్థానిక విశ్వాసం. ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఇక్కడ శ్రీ మహావిష్ణువు శ్రీ రంగనాథస్వామి రూపంలో కొలువై ఉన్నారు. ప్రతి సంవత్సరం చైత్ర పౌర్ణమి సమయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు వేలాది మంది భక్తులు హాజరవుతారు. పర్యాటక ఆకర్షణ ఈ లోయలో చిన్న జలపాతాలు, పచ్చని కొండలు, ప్రశాంత వాతావరణం ఉండటంతో భక్తులతో పాటు ప్రకృతి ప్రేమికులు కూడా పెద్ద సంఖ్యలో సందర్శిస్తుంటారు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందుతూ, వీకెండ్‌లో ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేయడానికి ఆలూరుకోన పర్యాటకులకు ఒక ఉత్తమ వేదికగా నిలుస్తోంది.



**గమనిక:** జలపాతం ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, సందర్శకులు నీటిలోకి దిగేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు.

# అర్హులైన రైతులందరికీ 90శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను పంపిణీ

## -ఎమ్మార్వో పుణ్యవతికి అర్జీ ఇచ్చిన సిపిఎం పార్టీ



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండల వ్యాప్తంగా సిపి ఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన రైతులందరికీ 90% సబ్సి డీతో వేరుశనగ విత్తనాలను వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తూ గుత్తి ఎమ్మార్వో పుణ్యవతికి అర్జీ ఇవ్వడం జరిగింది.ఈ సం దర్భంగా సిపిఎం మండల కా ర్యదర్శి వి నిర్మల మాట్లాడు తూ ఇప్పుడే వర్షాలు ప్రారం భం అవుతున్నాయి గుత్తి మండలంకి వేరుశ నగకాయు లు విత్తనాలు రాకపోవడంతో రైతుల్లో ఆందోళనకు గురవు తున్నారు వేరుశనకాయలు పంపిణీ చేస్తూ ఎకరాకు ముడు ప్యాకెట్లు చొప్పున 5 ఎక రాలకు ఇవ్వాలని గత ఖరీఫ్లో రబ్బీ పంపిణీ చేసిన ఎజన్సా లకు బకాయిలు ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని వేరు శనగ విత్తనాలను త్వరగా పం పిణి చేసే విధంగా చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేయ డం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు సిపిఎం మండల కమిటీ సభ్యులు రా మకృష్ణ,మల్లేష్,మల్లికార్జున రామేశ్వరీ,కార్యకర్తలు చందు, నాగరత్నమ్మ,సునీత,శశికళ, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ వేరుశనగ విత్తనాలు కోసం రైతు సేవ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలి

## - వ్యవసాయాధికారి రామకృష్ణుడు




**ఉరవకొండ- సూర్య వాస్తవం :**ప్రస్తుత ఖరీఫ్ సీజన్కు సంబంధించి ఉరవకొండ మండలానికి సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు కేటాయించబడ్డాయి. విత్తనాలు కావలసిన రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణుడు. పిలుపునిచ్చారు. మండలానికి మొత్తం 2,000 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు కేటాయించారు. వాటి రకాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. విత్తనం రకం కేటాయించిన పరిమాణం కె - 6 1800 క్వింటాళు టీసీజీఎస్ - 1694, 100 క్వింటాళ్లు కదిరి లేపాక్షి - 1812, 100 క్వింటాళ్లు విత్తనాలు పరిమితంగా ఉండే అవకాశం ఉన్నందున అర్హులైన రైతులు ఆలస్యం చేయకుండా వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవడం మంచిది.

# పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

## - కోర్ కమిటీ సమావేశంలో వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి





**పులివెందుల -సూర్య వాస్తవం:**రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన ఉద్యమాలు, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై నిర్వహించిన వైఎస్సార్సీపీ కోర్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది.

ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి పాల్గొని పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు.సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను పెంపొందించడం, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ శ్రేణులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా డి.వి. శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ ప్రజల ఆశయాలతో ఏర్పడిన పార్టీ అని, ప్రజా సంక్షేమమే పార్టీ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండి వారి తరఫున పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో రైతులు, కూలీలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.పార్టీ అధినేత ఆలోచనలకు అనుగుణంగా ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలకు చేరువ కావాలని, పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.అదేవిధంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా పార్టీ తరఫున ఉద్యమాలు, నిరసనలు చేపట్టే అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు నిర్ణయించారు.ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ బలోపేతానికి సంబంధించిన తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి, పార్టీ అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నాయకులు తెలిపారు.

# పరిశ్రమల స్థాపనకు అనుమతులు వేగవంతం చేయాలి

**- స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలే లక్ష్యం : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లాలో పరిశ్రమల స్థాపన, అభివృద్ధికి సంబంధించిన అనుమతుల ప్రక్రియను మరింత వేగవంతం చేసి పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సింగిల్ డెస్క్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత 35 రోజుల కాలంలో పరిశ్రమల స్థాపన, విస్తరణ, రీన్యూవల్‌ల కోసం మొత్తం 27 దరఖాస్తులు అందాయని తెలిపారు. వాటిలో 16 పరిశ్రమలకు సంబంధిత శాఖలు అనుమతులు, రెన్యూవల్ మంజూరు చేశాయని, మరో 10 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించి అవసరమైన అనుమతులు జారీ చేయాలని పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీల శాఖ అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి పెట్టుబడి రాయితీల కింద జిల్లాలోని ఉత్పాదక రంగానికి చెందిన 27 యూనిట్లకు రూ. 3.76 కోట్ల విలువైన రాయితీల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద జిల్లాలో 74 యూనిట్లకు రూ. 2.26 కోట్ల మార్జిన్ మనీ విడుదల చేసినట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 27 యూనిట్లకు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఎంఈజీపీ దరఖాస్తులను బ్యాంకులు త్వరితగతిన పరిశీలించి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అన్నమయ్య జిల్లాను పరిశ్రమల అభివృద్ధికి అనువైన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె. కృష్ణ కిశోర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ వై.వి.కే. సుబ్బారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఎదుగుదలను ఓర్వలేకే టార్గెట్ చేస్తున్నారు

## - గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంత




**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో గత కొన్ని రోజులుగా జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశిస్తూ ప్రాంతాల మధ్య విద్వేషాలు, కులాల మధ్య వైర్యం పెడుతున్న తీరును ఖండించేందుకు గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంత ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంత, జనసేన పట్టణ, మండల నాయకులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎదుగుదలను ఓర్వలేక ఆయనను టార్గెట్ చేస్తూ ఇంత ద్వేషమా, ఇంత పగా, ఇంత అసూయా రాజకీయ ఎదుగుదలకి అడ్డు వస్తున్నాడని ఒక్క మనిషి మీద ఇం త మంది కలసి ఇలా విషం కక్కడం బహుశా దేశ రాజకీయాలలో ఇదే ఏమో పవన్ కళ్యాణ్‌ని ఒక కులానికి ఆపాదిస్తున్నారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ వేయిస్తున్న రోడ్డు మీద ఒక్క కులమే నడుస్తున్నదా పవన్ తీసుకొచ్చిన పర్యావరణ సంస్క రణలు వలన ఒక్క కులమే లాభప డుతుందా? అటవీ శాఖలో పవన్ తీసుకొచ్చిన పెను మార్పు వలన ఒ క్క కులానికే ఉపయోగమా, పంచా యితీ రాజ్ లో తీసుకొచ్చిన విప్లవా త్మక మార్పు ఒక్క కులానికే ఉప యోగమా అని ప్రశ్నించారు. ప్రాంతాల విద్వేషం ప్రొఫెసర్ నాగేశ్వరరావు తను నోరు జారాడు క్షమించాలని కోరాడు. అయిపోయింది. కాని దానికి ప్రాంతాన్ని అంటగట్టి పవన్ మీద వి ద్వేషం. తెలంగాణాలో కొంతమంది వచ్చేసి పవన్ ని తిరగ నివ్వము, ప వన్ తెలంగాణాకి ద్రోహి అని మొద లెట్టారు. ఎంత దారుణం? తెలంగా ణా ప్రజలకి పవన్ ఎన్ని సహాయా లు చేశాడు, మొన్నటికి మొన్న కొం డగట్టు దేవాలం అభివృద్ధికి పవన్ చూపించిన చొరవ, వరదల సమయంలో కోటి రూపాయల సహాయం తెలంగాణ ఏజెన్సీ ఏరియాలో నీటి సమస్యను తీర్చిన విధానం అంద రికీ తెలిసిందే. కాని అసలు సంబం ధం లేకుండా పవన్ ఫొటోని చెప్పు తో కొట్టించారు. ఒక అనామకుల తో ఇంతకంటే దిగజారుడు రాజకీయం ఏమైనా ఉంటదా? వీటిని అసలు రా జకీయం అంటారా? ఒక్కడిని ధైర్యం గా ఎదుర్కొనే దమ్ము లేక ఇలా నీ చానికి దిగజారాలా? రాజకీ యాల లో కొన్ని కుటుంబాలు మాత్రమే ఉం డాలా? అదేదో వారి జన్మ హ క్కులా ఫీల్ అయిపోయి సామ్యులు ఎవరు వచ్చినా వారిని నాశనం చేసే దాకా నిద్రపోరు. సొంత డబ్బులతో ఎన్నో సేవాకార్యక్రమాలు చేసిన చిరంజీవి రాజకీయ సన్యాసం తీసుకునే దాకా విషం చిమ్ముతానే ఉన్నారు. కానీ ధర్మరాజు లాంటి చిరంజీవి కాదు ఇక్క డ ఉండేది విశ్వ విజేతగా నిలిచే అ ర్జునుడు లాంటి వ్యక్తి కొణి దల పవ న్ కళ్యాణ్ అని ఇంకొక సారి ఇలాం టి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుందని గట్టిగాహెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో గుత్తి పట్టణ, మండల అధ్య క్షులు చిన్న వెంకటేశులు, పాటిల్‌సురేష్, వీరమహిళ రాజేశ్వరి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బోయ గడ్డ బ్రహ్మయ్య, గోరంట్ల నాగయ్య రాయల్, వెంకటపతి నాయుడు, మిద్దె ఓబులేసు, అశ్వ నాగప్ప, హసన్, ధను, గద్దల కార్తీక్, ఫిరోజ్ నాయక్, రమేష్, రవి ప్రకాష్, గాజుల రాఘువేం ద్ర, కథల వీధి అంజి, సుంకర నాగరా జు, రామాంజనేయులు యాదవ్, విజయ్, అమర్, గౌస్ తదితరులు పా ల్గొన్నారు.

# రైతులకు 90శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలి



**పామిడి – సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా వ్యాప్తంగా రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు ఎరువులు పంపిణీ చేయాలని పామిడి మండలం సిపిఎం ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు మంగళవారం తహసిల్దార్ షర్మిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు అనిమిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రప్రభుత్వం రైతులకు ప్రతి ఏటా దఘా చేస్తూ ఉన్నదని, రెండు సంవత్సరాలుగా వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు సరిగా పండలేదని, కరువుతో రైతాంగం కొట్టు మిట్టులాడుతున్నదని, పంట సాగు చేయడానికి రైతుల దగ్గర డబ్బులు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతులను సబ్సిడీ రూపంలోనైనా ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆవేదన వ్యక్తపరిచారు. ఎరువులు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఇప్పుడున్న ధరల ప్రకారం ఎరువులు విత్తనాలు కొనేస్థితిలో రైతులు లేరని, రైతుల పైన ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 90% సబ్సిడీతో పంపిణీ చేయగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనిమిరెడ్డి సిపిఎం మండల కార్యదర్శి ఎం మల్లేష్, రైతు సంఘం నాయకులు ముత్యాలు ఓబులేసు బాబా అనిల్ శివ లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై తెలంగాణ నాయకులకు ఎందుకు ఇంత కక్ష సాధింపు

**- పులివెందుల నియోజకవర్గం జనసేన నాయకుడు పోతిరెడ్డి చలపతి**




**వేంపల్లె – సూర్య వాస్తవం:** పవన్ కళ్యాణ్ పై తెలంగాణ రాష్ట్ర రాజకీయ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన సభకు అడ్డు తెలపడం శోచనీయం అని పులివెందుల నియోజకవర్గ జనసేన నాయకుడు పోతిరెడ్డి చలపతి మాట్లాడారు. జనసేన పార్టీ ఆంధ్రలో బలపడడమే కాక తెలంగాణలో కూడా జనసేన పార్టీ తరపు నాయకులు, అభిమానులు, జనసేన కార్యకర్తలు ఎంతో సంతోషంగా జూన్ రెండో తారీకు జరగబోయే జనసేన నవనిర్మాణ సభ జరుపుకోవాలని జనసైనికులు ఎదురుచూస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరియు టిఆర్ఎస్ నాయకురాలు కవిత ఈ కార్యక్రమం జరగకూడదని జరిగితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మునగడ టిఆర్ఎస్ మునగడ కనుమరుగవుతుందన్న ఉద్దేశంతో ఈ సభను నిర్వహించకుండా కాంగ్రెస్ పార్టీ మరియు టిఆర్ఎస్ పార్టీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడంలో తమ పార్టీ మనగడ కోల్పోతుందని పవన్ కళ్యాణ్ క్రేజ్ పెరుగుతుందని దురుద్దేశంతో ఈ సభను నిర్వహించకుండా అనుమతి ఇవ్వలేదని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ జనసేన నాయకుడు పోతిరెడ్డి చలపతి పత్రికా ముఖంగా తెలిపారు.

# ఎస్ఐఆర్ వర్క్ షాప్‌లో పాల్గొన్న శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చం ద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్ షాప్ కా ర్యక్రమానికి సహచర ఎమ్మెల్యేలు, ఎంల్సిలతో కలిసి పాల్గొన్న గుంత కల్లు నియోజ కవర్గం శాసన సభ్య లు గుమ్మ నూరు జయరాం

# పంచ్ ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలి

**- అర్బన్ సీఐకి ఫిర్యాదు**



**కదిరి– సూర్య వాస్తవం :** ఆర్యవైశ్య ప్రతినిధులపై పంచు ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కదిరి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కదిరి అర్బన్ సీఐ నారాయణరెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య, శ్రీ సత్యసాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలేపల్లి ప్రశాంత్ కుమార్ సూచనల మేరకు అర్బన్ సీఐ నారాయణరెడ్డి కి పంచ్ ప్రభాకర్‌పై ఫిర్యాదు చేసినట్లు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులపై పంచ్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు, చర్యలపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఫిర్యాదులో డిమాండ్ చేశారు. పంచ్ ప్రభాకర్ నోరు అదుపులో పెట్టుకోకపోతే తాము కూడా అదే స్థాయిలోనే స్పందిస్తామని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సమాజ గౌరవం, ఐక్యతను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మేడ వరప్రసాద్, కార్యదర్శి ఎం. ఆనంద్ బాబు, కోశాధికారి వి. జనార్ధన్, గొట్లూరు అశ్వర్థ నారాయణ, అవొపా అధ్యక్షులు గోపాలకృష్ణ, యువజన సంఘం అధ్యక్షులు పబ్బతి మురళీమోహన్, కోశాధికారి మద్దాల అశ్విన్ కుమార్, సురేష్, సుబ్బారాయుడు, చంద్ర, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక ఓటరు జాబితా తయారీకి సహకరించండి

**- స్థానిక నేతలతో బిఎల్ఓ సమావేశం**



**పులివెందుల– సూర్య వాస్తవం :** పారదర్శక ఓటర్ జాబితా తయారీకి ప్రజలు సహకరించాలని బూత్ లెవల్ అధికారి పేర్కొన్నారు. మంగళవారం యర్రగుడిపల్లి స్కూల్ నందు బిఎల్ఓలు ఎర్రగుడి పల్లె నాయకులు, ప్రజలతో కొత్త ఓటర్లు, ఫోటో మార్పు, ఓటర్ వార్డు మార్పులు, చనిపోయినవారి ఓట్లు తొలగింపు గురించి చేర్చించారు. ఈరోజు సమావేశంలో ప్రతి ఇంట్లో కలర్ ఫోటోలు తీయించుకోమన్నారు ఇలా చేయడం వలన ప్రతి కుటుంబం పైన రూ. 500లు నుండి 1000 రూపాయలు భారం పడటం జరుగుతుంది ఈభారన్ని ప్రభుత్వం మే భరించాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో యర్రగుడిపల్లి నాయకులు కోళ్లభాస్కర్, పురుషోత్తం కృష్ణమూర్తి, సుమిత్ర, సుధాకర్, ప్రకాశం అజ్జరయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

# ప్రమాదంలో వ్యక్తి మృతి



**లింగాల క్రైమ్ – సూర్య వాస్తవం :** లింగాల మండలం అంబకపల్లి వద్ద జరిగిన బోలేరా ప్రమాదం లో మోపూరి పవన్ (18 సంవత్సరాలు) మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు గమనించి ప్రమాదం జరిగిన వెంటనే పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి తీసుకు రావడం జరిగింది. అప్పటికే పవన్ అనే వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. స్థానికుల వివరాల ప్రకారం డ్రైవర్ వెంకటరమణ, మోపూరి పవన్ ఇద్దరు కలిసి బొలెరో వాహనంలో అరటికాయలోడు తీసుకొని కోలార్ కి తీసుకొని వెళ్లారు. అక్కడ అన్లోడ్ అయిపోయిన తర్వాత తిరిగి అంబకపల్లికి వస్తుండగా అంబకపల్లి సబ్ స్టేషన్ దగ్గర బొలెరో వాహనం యాక్సిడెంట్ జరిగింది. డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడిపి పోలికి గుద్ది యాక్సిడెంట్ జరిగింది. ఈ ప్రమాదంలో పవన్ అనే అబ్బాయి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ప్రమాద విషయాలపై విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత - ఇచ్చింది గోరంత

- కె-కె లైన్ లేని విశాఖ రైల్వే జోన్ తలలేని మొండెంతో సమానం
- ముఖ్యమంత్రి గారూ! కొత్త పింఛన్లు ఎప్పుడు?
- సీఎం గారూ! బిసి, ఎస్సీ,ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఎప్పుడు?
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** రాష్ట్ర విభజన జరిగి సరిగ్గా జూన్ రెండవ తేదీకి 12 సంవత్సరాలు అయింది.రాష్ట్ర విభజన సందర్భంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం విభజిత ఆంధ్రప్రదేశ్ కు అనేక వరాలు ప్రకటించింది. కానీ ఈ 12 సంవత్సరాలలో కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వాల్సింది కొండంత కాగా ఇచ్చింది గోరంత మాత్రమే అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మంగళవారం వేంపల్లె లో మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర విభజన సందర్భంగా ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ఐదు సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ప్రకటించింది.రాయలసీమకు,ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలని విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొనబడింది.కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో సమీకృత ఉక్కు కర్మాగారం నిర్మించాలి.దుగరాజపట్నం వద్ద కొత్త మేజర్ ఓడరేవు నిర్మించాలి. ఇలా అనేక వరాలు ఇవ్వడం జరిగింది . ఈ హామీలు అమలై వుంటే ఈపాటికి నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర అయి ఉండేది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే ఇవి ఎప్పుడో అమలై ఉండేవి.బిజెపి మోసగారితనం,టిడిపి,వైకాపాల చేతకానితనంతో 12 సంవత్సరాలైనా ఇవి అమలుకు నోచుకోలేదు. డబుల్ ఇంజన్ సర్కార్ గా చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వాలు కనీసం ఇప్పుడైనా ఈ హామీలు అమలు చేయాలని తులసి రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

**విశాఖ రైల్వే జోన్ తలలేని మొండెంతో సమానం**

కొత్తవలస --కిరండోలు (కే - కే ) రైల్వే లైన్, అరకు రైల్వే స్టేషన్ లేని విశాఖ రైల్వే జోన్ తలలేని మొండెం తో సమానమని తులసి రెడ్డి అన్నారు. ఇప్పటివరకు వాల్తే ర్ రైల్వే డివిజన్లో కొత్తవలస - కిరండోల్ రైల్వే లైన్ అతి ప్రధానమైనదని, 60 శాతం ఆదాయం ఈ లైన్ ద్వారా వచ్చేదని, ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకు రైల్వే స్టేషన్ ఈ లైను పరిధిలోకి వచ్చేదని,వాల్తేర్ డివిజన్లో ఉండేదని తులసి రెడ్డి అన్నారు.విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్ పేరుతో వాల్తేర్ రైల్వే డివిజన్ ను విడగొట్టి కొత్తవలస - కిరణ్ డోల్ రైల్వే లైనును విశాఖ డివిజన్ కు కాకుండా రాయగడ్ డివిజన్ కు మార్చడం జరిగింది . దీనితోపాటు ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకు రైల్వే స్టేషన్తో సహా ఆంధ్రప్రదేశ్ లోని 12 రైల్వే స్టేషన్లు రాయగడ డివిజన్ పరిధిలోకి పోయాయి. కొంద నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు అయింది. కూటమి నాయకులు సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదం. అరకు రైల్వే స్టేషన్ తో సహా కొత్తవలస - కిరండోల్ రైల్వే లైన్ను విశాఖ కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్కు బదలాయించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

**కొత్త సామాజిక పింఛన్లు ఎప్పుడు?**

టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో కొత్తగా ఒక సామాజిక పెన్షన్ గాని ఇవ్వలేదు. దాదాపు రెండు లక్షల 50 వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. జూలై 1వ తేదీ నుంచి అర్హులైన వారికి కొత్త సామాజిక పెన్షన్లు ఇవ్వాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

**50 ఏళ్లకే పెన్షన్ ఎప్పుడు?**

బీసీ,ఎస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే సామాజిక పెన్షన్ ఇస్తామని టిడిపి కూటమి మేనిఫెస్టోలో, సూపర్ సిక్స్ హామీలలో చెప్పడం జరిగింది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయింది. ఇప్పటివరకు అమలు కాలేదు. జూలై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్ ఎస్ సి సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లెం విజయ్ భాస్కర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్యాగరాజ స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** మంగళవారం వేంపల్లె లో త్యాగరాజ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. త్యాగరాజస్వామి చిత్రపటాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో వేంపల్లి పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ త్యాగరాజస్వామి సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని చక్రవర్తి అని, ఆయన శ్రీరామ భక్తాగ్రేసరుడని,తెలుగు భాశోద్ధారకుడు అని కీర్తించారు. అటువంటి త్యాగరాజస్వామికి వేంపల్లికు చెందిన నాయీ బ్రాహ్మణులు, కళాకారులు త్యాగరాజ స్వామి ఆలయాన్ని నిర్మించి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

## ఖరీఫ్‌కు వేరుశనగ విత్తనాల పంపిణీ ప్రారంభం

- రేపటి నుంచి రైతుల నమోదు ప్రక్రియ..
- 40 శాతం సబ్సిడీతో విత్తనాలు
- కణేకల్ మండలానికి 2,000 క్వింటాళ్ల కేటాయింపు
- రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి : ఏవో జగదీష్



**కణేకల్ - సూర్య వాస్తవం:** ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీకి సంబంధించిన నమోదు ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుందని మండల వ్యవసాయ అధికారి జగదీష్ తెలిపారు. మండలంలోని రైతులు తమ గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 40 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను అందజేస్తుండగా, కణేకల్ మండలానికి మొత్తం 2,000 క్వింటాళ్ల విత్తనాలు కేటాయించినట్లు వెల్లడించారు. రైతుల సాగు విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని విత్తనాల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు.

**విత్తనాల ధరలు, సబ్సిడీ వివరాలు ఇలా ఉన్నాయి:**

ఒక బస్తా (30 కిలోలు) పూర్తి ధర రూ.3,060 కాగా, రూ.1,224 సబ్సిడీ అందుతుంది. రైతు వాటా రూ.1,836.

రెండు బస్తాలు (60 కిలోలు) పూర్తి ధర రూ.6,120 కాగా, రూ.2,448 సబ్సిడీ. రైతు వాటా రూ.3,672.

మూడు బస్తాలు (90 కిలోలు) పూర్తి ధర రూ.9,180 కాగా, రూ.3,672 సబ్సిడీ. రైతు వాటా రూ.5,508.

అర ఎకరం లోపు భూమి కలిగిన రైతులకు ఒక బస్తా, ఒక ఎకరం లోపు ఉన్న వారికి రెండు బస్తాలు, ఒక ఎకరం కంటే ఎక్కువ భూమి కలిగిన రైతులకు గరిష్టంగా మూడు బస్తాల వరకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని ముందస్తుగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జగదీష్ కోరారు. రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పారదర్శకంగా విత్తనాల పంపిణీ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## రెండు కోట్ల సొంత నిధులతో స్మశాన వాటిక పనులు

- జెసి ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి- సూర్య వాస్తవం:** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి స్మశానవాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించారు. పనులను మరింత వేగవంతం చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, వారికి బాధ్యతలను అప్పగించారు. సిమెంట్ రోడ్లు, కాలభైరవ విగ్రహం, వసతి గదుల నిర్మాణం దాదాపు పూర్తికావచ్చింది. ?గ్రీనరీ (మొక్కలు నాటడం, పచ్చదనం) పనులను రాబోయే రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డిల చొరవతో, సుమారు రూ.2 కోట్ల సొంత నిధులతో ఈ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

## పరిశుభ్రతపై ఆకస్మిక తనఖీ చేసిన సిఇఓ విజయలక్ష్మి



**పామిడి- సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణంలోని 44వ జాతీయ రహదారి పక్కనగల అంబేద్కర్ కాలనీలో అనంతపురం సిఇఓ విజయలక్ష్మి మంగళవారం పరిశు భ్రతపైన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇంటి ఇంటికి పుష్ కాట్ వచ్చి చెత్తను తీసుకొని వెళు న్నారా లేదాని కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని ప్రతి వీధిని పరిశీలించడమైనది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీప్యూటీ ఎంపీడీఓ (జీఎస్ డబ్ల్యూఎస్) రంగనాయకులు, పంచాయతీ కార్యదర్శి మునీంద్ర, జూనియర్ అసిస్టెంట్ రవి, పంచాయతీ మేస్త్రీసురేష్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు 44,104 దరఖాస్తులు

- ప్రత్యేక కేటగిరీ ధృవీకరణకు షెడ్యూల్ విడుదల
- జూన్ 12 న ఎంపిక జాబితా విడుదల.
- ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ అమరేంద్ర కుమార్




**వేంపల్లె - సూర్య వాస్తవం :** ఇడుపులపాయ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ లో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకు సంబంధించి మొత్తం 44,104 దరఖాస్తులు అందినట్లు ప్రవేశాల కన్వీనర్ డా. అమరేంద్ర కుమార్ తెలిపారు. ప్రత్యేక కేటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధృవీకరణ కోసం ప్రత్యేక షెడ్యూల్ను విడుదల చేసినట్లు వెల్లడించారు. ప్రత్యేక కేటగిరీలకు చెందిన అభ్యర్థుల ధృవీకరణ కార్యక్రమం ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. బిఎస్ జి, సిఏపి, ఎన్సిసి, స్పోర్ట్స్ కేటగిరీల అభ్యర్థులను తేదీల వారీగా విభజించి ధృవీకరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని సంబంధిత విద్యార్థులకు ఈ-మెయిల్, ఎస్ఎంఎస్ల ద్వారా తెలియజేయడంతో పాటు, ధృవీకరణకు ఎంపికైన వారి జాబితాను విశ్వవిద్యాలయ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. జూన్ 5న సిఏపి కేటగిరీకి చెందిన 85 మంది, ఎన్ సిసి కేటగిరీకి చెందిన 497 మంది, స్పోర్ట్స్ కేటగిరీకి చెందిన 167 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 749 మందికి ధృవీకరణ నిర్వహించ నున్నారు. జూన్ 6న సిఏపి కేటగిరీలో 97 మంది, ఎన్ సిసి లో 487 మంది, స్పోర్ట్స్లో 164 మంది అభ్యర్థులు సహా మొత్తం 748 మందికి ధృవీకరణ చేపట్టనున్నారు. అదేవిధంగా జూన్ 8న బిఎస్ జి కేటగిరీకి చెందిన 282 మంది, సిఏపి లో 55 మంది, ఎన్ సిసి లో 305 మంది, స్పోర్ట్స్లో 119 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 761 మందికి ధృవీకరణ నిర్వహించనున్నారు. పి హెచ్ కేటగిరీ కింద మొత్తం 195 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. ఈ కేటగిరీకి సంబంధించిన ధృవ పత్రాలను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ద్వారా ధృవీకరించనున్నందున, పిహెచ్ అభ్యర్థులు పై ప్రత్యేక కేటగిరీ ధృవీకరణకు హాజరుకావాల్సిన అవసరం లేదని తెలిపారు. మొత్తంగా ప్రత్యేక కేటగిరీ కింద 2,453 మంది అభ్యర్థులు ఉండగా, అందులో ఎన్సిసి కేటగిరీలో అత్యధికంగా 1,289 మంది ఉన్నారు. స్పోర్ట్స్ కేటగిరీలో 450 మంది, బిఎస్ జి లో 282 మంది, సిఏపి లో 237 మంది, పిహెచ్ కేటగిరీలో 195 మంది అభ్యర్థులు ఉన్నట్లు వెల్లడించారు. ప్రత్యేక కేటగిరీ ధృవీకరణ కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా, ఆర్జీయూకేటీ ప్రవేశాలకు సంబంధించిన ఎంపిక జాబితాను జూన్ 12న విడుదల చేయనున్నట్లు కన్వీనర్ డా. అమరేంద్ర కుమార్ తెలిపారు.

## ఏఐ ఆధారిత వైద్య సేవలతోనే బాలల వికాసం

- ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శశికళ



**అనంతపురం- సూర్య వాస్తవం :** కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించే వైద్య పరీక్షలతో బాలబాలికల ఆరోగ్య స్థితిని గుర్తించి, సత్వరం మెరుగైన వైద్య సేవలందించినప్పుడే వారి వికాసం సాధ్యమవుతుందని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శశికళ అన్నారు. ఇదే అంశానికి సంబంధించి అనంతపురం పాత ఊరిలోని జూనియర్ కళాశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన రెండ్రోజుల శిక్షణ తరగతులను ఆమె లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సీడీపీఓలు, సూపర్వైజర్లు, మెడికల్ ఆఫీసర్లనుద్దేశించి ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాబానూరుద్దీన్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఖాజీ రఫీమున్నీసా, ఎంఎస్.కె దేవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


## ఓటు హక్కు పరిరక్షణకు బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

- సాకే శైలజనాథ్

**నార్పల- సూర్య వాస్తవం:** స్థానిక ఎస్సీ కళ్యాణమండపంలో నిర్వహించిన నార్పల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బూత్ లెవల్ ఏజెంట్లు నిరంతరం ఎస్ఐఆర్ ప్రక్రియలపై అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూసుకోవాలి. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు ఓటు కూడా జాబితా నుండి తొలగించబడకుండా క్షేత్రస్థాయిలో గట్టి నిఘా ఉంచాలి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పరిరక్షణ అత్యంత కీలకమైనదని, ఆ బాధ్యతను బూత్ లెవల్ ఏజెంట్లు సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, దాన్ని కాపాడటం మన అందరి ప్రాథమిక బాధ్యత రాబోయే రోజుల్లో పార్టీ పరంగా, ప్రజాక్షేత్రంలోనూ అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన స్థానిక నాయకులకు దిశానిర్దేశం చేశారు. గ్రామీణ స్థాయి నుంచి సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నార్పల మండలానికి చెందిన ముఖ్య నాయ కులు, వివిధ గ్రామాల బూత్ లెవల్ ఏజెంట్లు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.



# ధనుష్ రాజకీయ రంగప్రవేశంపై తండ్రి కస్తూరి రాజా ఆసక్తికర వ్యాఖ్యలు!



రాజకీయాల్లోకి వచ్చే హక్కు అందరికీ ఉంటుందన్న ధనుష్ తండ్రి కస్తూరి రాజా తన మనవళ్లు కూడా ఆ మార్గాన్ని ఎంచుకోవచ్చని వ్యాఖ్య ధనుష్ అసలు పేరు వెంకటేశ్ ప్రభు అని వెల్లడి

కోలీవుడ్ స్టార్ ధనుష్ భవిష్యత్తులో రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నారా?... ఇప్పుడు ఇదే చర్చనీయాంశంగా మారింది. తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ఎంట్రీ తర్వాత ఇప్పుడు ధనుష్ గురించి కూడా ఇలాంటి చర్చలే సాగుతున్నాయా? అంటే.. అవుననేలా ధనుష్ తండ్రి, ప్రముఖ సీనియర్ దర్శకుడు కస్తూరి రాజా చేసిన తాజా వ్యాఖ్యలు సరికొత్త ఊహాగానాలకు తెరలేపాయి. చెన్నైలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి రాజాను.. ధనుష్ రాజకీయ రంగప్రవేశంపై మీడియా ప్రశ్నించగా, ఆయన ఆ అవకాశాన్ని కొట్టిపారేయకుండా చాలా ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. రాజకీయాల్లోకి రావాలనుకుంటే ఎవరికైనా ఆ హక్కు ఉంటుందని, భవిష్యత్తులో తన కుమారులే కాదు, తన మనవళ్లు కూడా ఆ మార్గాన్ని ఎంచుకోవచ్చని కస్తూరి రాజా వ్యాఖ్యానించారు. ఈ ఓపెన్ స్టేట్‌మెంట్‌తో ధనుష్ భవిష్యత్తులో ఎప్పుడైనా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందనే చర్చ అభిమానుల్లో, రాజకీయ వర్గాల్లో జోరందుకుంది. ధనుష్ అసలు పేరు 'వెంకటేష్ ప్రభు' అని, ఆ తర్వాతే సినిమాలో ఆ పేరు మార్చుకున్నాడని చెప్పారు. ఎయిర్‌పోర్టుల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో తన కొడుకును 'ధనుష్ కె. రాజా' అని పిలుస్తుంటే ఒక తండ్రిగా తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా అనిపిస్తుందని ఆయన పంచుకున్నారు.

## అభిమానులకు పుట్టినరోజు కానుక



హీరో బాలకృష్ణ, దర్శకుడు గోపీ చంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం ఇప్పు టికే మంచి బజ్ క్రియేట్ చేస్తోంది.

'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ కావడంతో అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. బాలకృష్ణ పుట్టినరోజు సంద ర్భంగా ఈనెల 10న ఈ చిత్రానికి సంబంధించిన ఓ భారీ అప్డేట్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది.

ఈ మేరకు విడుదల చేసిన పోస్టర్లో ఉన్న ట్యాగ్‌లైన్ బాలకృష్ణను సరికొత్త అవతారంలో చూపించ బోతున్న సంకేతాలు ఇస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో శరవేగంగా జరుగు తోంది.



## స్పిరిట్ లో నదియా

ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్' సినిమాను డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్నారు. టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, 'క్రిష్' ఫేమ్ వివేక్ ఒబెరాయ్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. 'స్పిరిట్'లో నటి నదియా ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఈ సినిమా షూటింగ్ జరుగుతుండగా, ఆమె షూటింగ్ సెట్‌లోకి అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. ప్రభాస్, నదియా కాంబోలో ఇప్పటికే 'మిర్చి' సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో ప్రభాస్ తల్లి పాత్రలో నదియా నటించగా, తల్లీకొడుకులుగా ప్రభాస్, నదియా కాంబోకు మంచి క్రేజ్ ఏర్పడింది.

## యూట్యూబ్‌లోకి 'అరేయ్ ఆపండ్రా'




క్రియేటివ్ థింగ్స్ గ్యాంగ్ బ్యానర్‌పై అశోక్ నిమ్మల నిర్మాణంలో, తల్లాడ సాయికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'అరేయ్ ఆపండ్రా'. సుదర్శన్, భద్రం, సాయికృష్ణ తల్లాడ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా మే 15న థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. థియేటర్లలో పర్వాలేదనిపించిన ఈ సినిమా ఇప్పుడు టాలీవుడ్ టైమ్స్ అనే యూట్యూబ్ ఛానెల్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇదే అంశంపై దర్శకుడు తల్లాడ సాయికృష్ణ స్పందిస్తూ, "త్వరలో ఒక ఓటీటీలో మా సినిమా స్ట్రీమింగ్ అవుతుంది. అందుకోసం ఇంకా సమయం పడుతుంది. ఈ గ్యాప్‌లో ప్రేక్షకులకు వినోదం అందించాలని టాలీవుడ్ టైమ్స్ యూట్యూబ్ ఛానెల్ ద్వారా ప్రేక్షకులకు ఉచితంగా అందిస్తున్నాం" అని తెలిపారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. వెంకటేష్ సంగీతం అందించారు.



# ఆఫ్ఘనిస్థాన్‌తో ఏకైక టెస్టు.. చండీగఢ్ చేరుకున్న టీమిండియా

- శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో బరిలోకి దిగనున్న టీమిండియా- జట్టుతో పాటు కెప్టెన్ గిల్, వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్, పంత్, నితీశ్ రెడ్డి- గత ఏడాది సౌతాఫ్రికా చేతిలో ఓటమి తర్వాత భారత్ ఆడుతున్న తొలి టెస్ట్- 2018 తర్వాత భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరగనున్న రెండో టెస్ట్ మ్యాచ్ ఇది



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 ముగిసిన తర్వాత భారత క్రికెట్ జట్టు తిరిగి టెస్ట్ ఫార్మాట్‌పై దృష్టి సారించింది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న ఏకైక టెస్టు మ్యాచ్ కోసం శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా మంగళవారం చండీగఢ్‌కు చేరుకుంది. ఇక్కడి ముల్లన్‌పూర్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జూన్ 6, శనివారం నుంచి ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.

నగరానికి చేరుకున్న భారత జట్టు నేరుగా టీమ్ హోటల్‌కు వెళ్లింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు కొత్తగా వైస్ కెప్టెన్ బాధ్యతలు చేపట్టిన కేఎల్ రాహుల్, వికెట్ కీపర్-బ్యాటర్ రిషభ్ పంత్, యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి తదితరులు జట్టుతో పాటు కనిపించారు. రాబోయే రోజుల్లో జట్టు ప్రాక్టీస్ సెషన్లను ప్రారంభించనుంది.

గత ఏడాది స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో 2-0 తేడాతో ఓటమి పాలైన తర్వాత భారత్ ఆడుతున్న తొలి టెస్టు మ్యాచ్ ఇదే. ఈ మ్యాచ్ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పరిధిలోకి రానప్పటికీ, ఈ ఏడాది చివర్లో శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనలకు సన్నాహకంగా ఇది టీమిండియాకు చాలా కీలకం. అనుభవం, యువ ప్రతిభ కలయికతో ఉన్న ఈ జట్టుతో టెస్టుల్లో తిరిగి లయను అందుకోవాలని భారత్ భావిస్తోంది.

భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య టెస్టుల్లో ఇది రెండో ముఖాముఖి. 2018లో బెంగళూరు వేదికగా ఆఫ్ఘనిస్థాన్ తమ అరంగేట్ర టెస్టును భారత్‌తోనే ఆడింది. ఆ మ్యాచ్‌లో భారత్ కేవలం రెండు రోజుల్లోనే ఇన్నింగ్స్ 262 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఎనిమిదేళ్ల తర్వాత ఈ రెండు జట్లు మళ్లీ టెస్టు ఫార్మాట్‌లో తలపడబోతున్నాయి.



## సింధు శుభారంభం

తొలిరౌండ్ లోనే ఓడిన మాల్విక, శ్రీకాంత్ ఇండోనేషియా ఓపెన్

జకార్తా: ఇండోనేషియా ఓపెన్ లో పివి సింధు శుభారంభం చేసింది. మంగళవారం జరిగిన తొలి రౌండ్ పోటీలో సింధు వరుససెట్లలో థాయ్ లాండ్ కు చెందిన బుసానన్ ఒంగ్ బ్రుంగ్ఫన్ ఓడించింది. తొలి గేమ్ లో గట్టి పోటీనిచ్చినా ఆ సెట్‌ను 25-23తో గెలిచిన సింధు.. రెండో సెట్‌లో దూకుడుగా ఆడి 21-16తో చేజిక్కించుకొని ప్రి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. ప్రి క్వార్టర్స్ లో వరల్డ్ నంబర్ 1 అన్ సే యంగ్(దక్షిణ కొరియా)ను ఢీకొట్టనుంది. ఇక రెండుసార్లు ఒలింపిక్ విజేతగా చరిత్ర సృష్టించిన పివి సింధు చాలా రోజులకు టాప్-10 ర్యాంక్ కు ఎగబాకింది. గత రెండేళ్లుగా పలు టోర్నీల్లో క్వార్టర్స్, సెమీస్‌లోనే నిష్క్రమిస్తున్న తెలుగు తేజం.. ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000లో విజయంతో పదో ర్యాంక్ పట్టేసింది. జూన్ 1 సోమవారం ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బిడబ్ల్యుఎఫ్) ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో సింధు 11వ స్థానంలో నిలిచింది. మంగళవారం వరస సెట్లలో థాయ్‌లాండ్ షట్లర్‌ను ఓడించడం ద్వారా ఒక స్థానం ఎగబాకి పదో ర్యాంక్‌ను సొంతం చేసుకుంది.

ఇక పురుషుల సింగిల్స్ లో కిదాంబి శ్రీకాంత్, లక్ష్యసేన్ తొలి రౌండ్ లోనే ఓటమిపాలయ్యారు. కిదాంబి శ్రీకాంత్ 19-21, 15-21తో జపాన్ కు చెందిన టనాకా చేతిలో ఓటమిపాలయ్యాడు. మరో మ్యాచ్ లో లక్ష్యసేన్ 19-21, 16-21తో ఫర్హాన్(ఇండోనేషియా) చేతిలో ఓడాడు. పురుషుల డబుల్స్ లో హంసకరణ్-అర్జున్ జంట 21-18, 21-10తో మలేషియా జంటను చిత్తుచేయగా.. మిక్స్ డ్ డబుల్స్ లో త్రీసా జోలీ-పుల్లెల గోపీచంద్ జంట 14-21, 12-21తో ఇండోనేషియా జంట చేతిలో ఓడారు. ఇక మిక్స్ డ్ డబుల్స్ లో తానీసా కాస్ట్రో-ధృవ్ కపిల జంట 11-21, 10-21తో 6వ సీడ్, చైనా జంట చేతిలో చిత్తుగా ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించారు.

# ప్రతి ఓటు కీలకమే

**- ఓటర్ల హక్కుల పరిరక్షణకు వైసీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి**
**- నాయుడుపేటలో ఘనంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్)పై అవగాహన సదస్సు**
**- బూత్ లెవల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేసిన కాకాణి, గురుమూర్తి, కిలివేటి సంజీవయ్య**



**నాయుడుపేట– సూర్య వాస్తవం:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని వైఎస్సార్సీపీ నాయకులు పిలుపునిచ్చారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్)పై బూత్ లెవల్ ఏజెంట్లకు (బి అల్ ఎ లు) అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి హాజరై కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. కార్యక్రమానికి ముందు నాయకులు కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎంపీ గురుమూర్తికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు.

**ఓటర్ల జాబితా పరిరక్షణే ప్రధాన లక్ష్యం: కాకాణి గోవర్ధన్ రెడ్డి**

ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఎన్నికల వ్యవస్థలో అత్యంత కీలకమైన అంశమని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు తన ఓటు నమోదు, వివరాల ధృవీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని



సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలు, అక్రమాలకు అవకాశం ఇవ్వకుండా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న ఆయన, ప్రతి కార్యకర్త తన పరిధిలోని ఓటర్ల వివరాలను పరిశీలించి అర్హులైన వారందరి పేర్లు జాబితాలో ఉండేలా కృషి చేయాలన్నారు. ఓటర్ల హక్కులను కాపాడడం ప్రతి రాజకీయ కార్యకర్త బాధ్యత అని స్పష్టం చేశారు.

**ప్రతి బూత్‌లో క్షుణ్ణ పరిశీలన జరగాలి: కిలివేటి సంజీవయ్య**

సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ, వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఓటర్ల నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తామని తెలిపారు. ఓటు తొలగింపులు, మార్పులు లేదా ఇతర సమస్యలు ఎదురైతే వెంటనే పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలని బి అల్ ఎ లకు సూచించారు. రాబోయే నెల రోజుల పాటు కార్యకర్తలంతా అప్రమత్తంగా పనిచేసి ప్రతి ఓటును పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణుల సమన్వయంతో ఓటర్ల జాబితాను కాపాడుకోవడం సాధ్యమవుతుందని పేర్కొంటూ, "ప్రతి ఓటు కీలకమైనదే.. ఒక్క ఓటును కూడా నిర్లక్ష్యం చేయవద్దు" అని స్పష్టం చేశారు.

**ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం: ఎంపీ గురుమూర్తి**

తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభమని పేర్కొన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సార్ ప్రక్రియలో ప్రతి కుటుంబాన్ని కలిసి అవగాహన కల్పించాలని బి అల్ ఎ లకు సూచించారు. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా చర్యలు తీసుకోవాలని, బూత్ లెవల్ ఏజెంట్లు పార్టీకి వెన్నెముకలా పనిచేయాలని అన్నారు. కార్యకర్తల నిబద్ధత, కృషితోనే ఓటర్ల జాబితా పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**పార్టీ నాయకుల విస్తృత భాగస్వామ్యం**

ఈ సదస్సులో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బండ్రేవు వెంకటనారాయణరెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జాయింట్ సెక్రటరీ కామిరెడ్డి రాజారెడ్డి, నియోజకవర్గ నాయకులు జెట్టి వేణు, నాయుడుపేట ఎంపీపీ ధనలక్ష్మి, పెళ్లకూరు మండల ఎంపీపీ శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వట్టూరు కిషోర్, అల్లూరు రాహుల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, తడ మండల అధ్యక్షులు ఆర్ముగం, యువజన అధ్యక్షులు ఎ. అనిల్ కుమార్ రెడ్డి, యువజన నాయకులు పాలేటి నాగార్జున, విద్యార్థి విభాగ అధ్యక్షులు తేజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, రెండు మున్సిపాలిటీల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేశారు.

**ఓటర్ల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటాం**

సదస్సు ముగింపులో నాయకులు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలకమని, ప్రజల ఓటు హక్కులను కాపాడడంలో వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# ఓటర్ల జాబితా సవరణపై టీడీపీ కీలక శిక్షణా శిబిరం

**- పాల్గొన్న డాక్టర్ నెలవల విజయ శ్రీ**
**- మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్‌షాప్**
**- ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
**- పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంపై కీలక సూచనలు**





**నాయుడుపేట – సూర్య వాస్తవం :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై నిర్వహించిన రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పరిశీలకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాప్రతినిధులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లడం, ప్రజా సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించడం వంటి అంశాలపై నాయకులకు మార్గనిర్దేశం చేశారు. ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ సేవలను ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ముఖ్యమంత్రి సూచనలను నియోజకవర్గ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటర్ల జాబితా అత్యంత కీలకమని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులతో కలిసి పనిచేస్తామని పేర్కొ న్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ప్రజాప్రతినిధులకు ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా ఉపయోగపడిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటీ

**- నగరంలో సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే**
**- తాజా రాజకీయ పరిణామాలపై కూడా చర్చ**
**- క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా పనిచేయాలని సూచించిన చంద్రబాబు నాయుడు**



**అనంతపురం – సూర్య వాస్తవం :**అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో భేటీ అయ్యారు. సిఐఆర్ పై సీఎం చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ప్రముఖంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వర్షాకాలం నేపథ్యంలో నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్‌కి సంబంధించిన విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం చాలా అవసరం అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీఎం చంద్రబాబు కి వివరించారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చేపడితే నగరంలో భవిష్యత్తులో పారిశుద్ధ్య సమస్యలు ఉండబోవని ఎమ్మెల్యే తెలిపారు. డంపింగ్ యార్డులో జరుగుతున్న పనులు గురించి కూడా ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. మరోవైపు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. పార్టీలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి ప్రత్యేకంగా సూచించారు..

# మెగా డీఎస్సీ దగా డీఎస్సీ

**- కడప యువజన విభాగ ఉపాధ్యక్షులు ఖాన్ ప్రకటన**
**- ఎస్సీఈఆర్టీ (సీర్ట్ ) ఉద్యోగికే ఫస్ట్ ర్యాంకా?..- లోకేష్‌ను తక్షణమే తప్పించాలి**



**వేంపల్లె – సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల విడుదలైన మెగా డీఎస్సీ ఫలితాల చుట్టూ ఊహించని విధంగా లీకేజీలు, అవినీతి ఆరోపణల దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక నిరుద్యోగ అభ్యర్థులను దగా చేసిన "దగా డీఎస్సీనా?" అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు ఖాన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ పరీక్షల నిర్వహణలో, ఫలితాల ప్రకటనలో తీవ్రమైన అక్రమాలు జరిగాయని, దీని వెనుక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఒక "డార్క్ ఆపరేషన్" సాగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పేపర్లు లీక్ అవ్వడం, డేటా డిలీట్ కావడం, మెరిట్ లిస్టులు మాయమవడం వంటి అంశాలపై సీఎం చంద్రబాబు తక్షణమే సమాధానం చెప్పాలని ఖాన్ డిమాండ్ చేశారు.

**ఎస్సీఈఆర్టీ ఉద్యోగికి ఫస్ట్ ర్యాంక్ ఎట్లా వచ్చింది?**

డీఎస్సీ పరీక్షల నిర్వహణలో, ప్రశ్నపత్రాల రూపకల్పన ప్రక్రియలో చురుగ్గా పాల్గొన్న సీర్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికే పరీక్షల్లో మొదటి ర్యాంకు ఎలా వచ్చిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశారు.

**మెసేజ్ లీక్స్ -- రహస్య జాబితాలు..**

ఫలితాలను అధికారికంగా అందరికీ అందుబాటులో ఉంచకుండా.. కేవలం సెలెక్ట్ అయిన వారికి మాత్రమే నేరుగా మొబైల్ మెసేజ్‌లు ఎందుకు పంపారని ప్రశ్నించారు. ఎంపికైన అభ్యర్థుల మెరిట్ జాబితాలను కలెక్టర్ కార్యాలయాల్లో ఎందుకు ప్రదర్శించలేదు

**రూ. 15 లక్షలకు స్పోర్ట్స్ కోటా పోస్టుల డీల్..**

డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా పోస్టులను ఒక్కొక్కటి 15 లక్షల రూపాయలకు టీడీపీ నాయకులే బేరసారాలు కుదిర్చి, డీల్స్ మాట్లాడిన మాట వాస్తవం కాదా?

**"మెగా లీక్ -- మెగా అవినీతి" .. సీబీఐ (సిబిఐ ) దర్యాప్తునకు డిమాండ్!**

గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఉద్దేశపూర్వకంగా రద్దు చేసి.. కేవలం పబ్లిసిటీ కోసమే కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తూ కొత్త నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. తీరా పరీక్షలు నిర్వహించాక స్కామ్‌లతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లోకేష్‌ను మంత్రి పదవి నుండి తప్పించాలి. ఈ మెగా డీఎస్సీ అవినీతి, లీకేజీల వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను తక్షణమే మంత్రి పదవి నుండి తప్పుకోవాలి నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐ (సిబిఐ ) దర్యాప్తు జరిపించాలీ అని అన్నారు.

# అసత్య ప్రచారాలతో టీడీపీని లక్ష్యంగా చేసుకోవడం తగదు

**- టీడీపీ నాయకుల ఆగ్రహం**

**చెన్నూరు– సూర్య వాస్తవం :** అసత్య ఆరోపణలు, ఆధారరహిత ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం సరికాదని తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఇటీవల ఓ పత్రికలో ప్రచురితమైన కథనంపై స్పందిస్తూ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, మైనార్టీ నాయకుడు షబ్బీర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.కల్లూరు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ, నీతి, నిజాయితీకి మారుపేరని అన్నారు. వ్యక్తిగతంగా ఎవరో చేసిన తప్పును మొత్తం పార్టీకి ఆపాదించడం రాజకీయ దురుద్దేశాన్ని వెల్లడిస్తోందన్నారు. ప్రజల్లో అపోహలు కలిగించేలా కథనాలు ప్రచురించడం బాధ్యతాయుత జర్నలిజానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి మాట్లాడుతూ, పార్టీలో చేరిన ఒక వ్యక్తి ఫోటోను ఆధారంగా చేసుకుని మొత్తం తెలుగుదేశం పార్టీపై బురదజల్లే విధంగా కథనం ప్రచురించడం అన్యాయమన్నారు. తప్పు చేసిన వ్యక్తులపై చట్టం తన పని తాను చేసుకుంటుందని, కడప డీఎస్పీ బలస్వామిరెడ్డి నేతృత్వంలో పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. టీడీపీ పాలనలో ఎవరైనా తప్పు చేస్తే వారి హోదా, పార్టీతో సంబంధం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. మైనార్టీ నాయకుడు షబ్బీర్ మాట్లాడుతూ, వాస్తవాలను పక్కనపెట్టి సంచలనాల కోసం అసత్య కథనాలు ప్రచురించడం బాధాకరమన్నారు. తప్పు చేసిన వ్యక్తిపై వార్త రాయడం సమంజసమే అయినప్పటికీ, ఆ ఘటనను మొత్తం పార్టీకి అంటగట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. వాస్తవాలను నిర్ధారించకుండా ఫోటోలు, వివరాలు ప్రచురించడం పత్రికా రంగ విశ్వసనీయతను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. నాయకులు మాట్లాడుతూ, రాజకీయ విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, నిరాధార ఆరోపణలతో వ్యక్తులు, పార్టీలు, ప్రజాప్రతినిధుల ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. పత్రికా రంగం ప్రజలకు నిజాలను చేరవేసే బాధ్యతను గుర్తుంచుకుని వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోవింద్ రెడ్డి, భరత్, శ్రీనివాసులు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )